# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

| కామారెడ్డి | సోమవారం, | పేజీలు: 08 |
|---|---|---|
| సంపుటి: 2 సంచిక: 277 | ఆగస్టు 12, 2024 | వెల:రూ.3/- |

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## అమెజాన్ వెబ్ సర్వీసెస్ స్తరణ

- ఏఐ ఆదారిత డేటా సెంటర్ పై చర్చలు
- అమెరికా పర్యటనలో కంపెనీ ప్రతినిధులతో సంప్రదింపులు

అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్ ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ( AWS ) డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు ( AWS ) సంబంధించి హైదారాబాద్లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.



## అద్భుతమైన విజయాలు

### ఉన్నత ఆలోచనలతోనే అద్భుతమైన విజయాలు సాధిస్తారు

- 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య, నైతిక విధానం బోధనా అంశంగా ఉండడం గొప్ప విషయం
- పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి మోహన్ బాబు నిదర్శనం

12 లో

**హైదరాబాద్**

టీం స్పిరిట్ తో మనం ఎంతమందిని ముందుకు తీసుకుపోగలుగుతున్నాం అన్న ఆలోచన ఉన్నతంగా ఉన్నప్పుడు మీరు అద్భుత విజయాలు సాధిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన తిరుపతిలోని శ్రీ సాయినాథ్ నగర్ లో ఏర్పాటుచేసిన మోహన్ బాబు యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలు అందించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇంతకాలం తల్లిదండ్రులు ఆర్థికంగా సపోర్ట్ చేయడంతో మీ విద్యాభ్యాసం కొనసాగింది.. ఇకనుంచి మీ జీవితంలో కొత్త అధ్యాయాలు ప్రారంభమవుతాయి. మీ మీద తల్లిదండ్రులు మా అందరి కోరిక మేరకు జాతి భవిష్యత్తుకు గొప్పగా ఉపయోగపడాలి మీరు విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మీరు సాధించిన సర్టిఫికెట్లతో ఏ స్థానంలో ఉన్న మీతో పాటు పదిమందికి ఉపయోగపడేలా మీ జీవితం ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఒక్కడిగా బతకడం గొప్ప విషయం కాదు మనం బతుకుతూ 10 మందిని బతికించడం చాలా గొప్ప విషయం అన్నారు. పోటీ ప్రపంచంలో ఎదుటివారిని ఓడించడం కష్టమైన పని కాదు... ఎదుటివారిని ఓడించి గెలవడం ఒకటే ముఖ్యం కాదు.

## సీతారామ ట్రయిల్ రన్ సక్సెస్

## ప్రారంభించిన మంత్రులు

- ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్‌లను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఆగస్టు 2026 నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు నీరందిస్తాం మంత్రి ఉత్తమ్

12 లో



హైదరాబాద్, ఆగస్టు 11: సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలోని మూడు కీలకమైన పంప్‌హౌజ్‌లను తెలంగాణ మంత్రులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం భారీ ట్రయల్ రన్ నిర్వహించారు. ఆగస్టు 15న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టు అధికారిక ప్రారంభోత్సవానికి ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ట్రయల్ రన్ కీలక మైలురాయిగా నిలిచింది.

## రవీంద్ర భారతి లో ఘనంగా

### సర్దార్ పాపన్న మహారాజ్ జయంతి వేడుకలు

- ట్యాంకుబండ్ పై
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం
- ఏర్పాటు చేస్తాం
- రవాణా శాఖ మంత్రి పొన్నమ్
- ప్రభాకర్ వెల్ల డి



**హైదరాబాద్ :** ట్యాంక్ బండ్ పై త్వరలోనే సర్దార్ పాపన్న మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు ఆదివారం జై గౌడ్ ఉద్యమం కమిటీ ఆధ్వర్యంలో 374వ సర్దార్ పాపన్న మహారాజ్ జయంతి వేడుకలు రవీంద్ర భారతి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ లు సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులుర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని, ఆయన బాటలో బహునులు, గౌడ కులస్థులు నడువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం కమిటీ జాతీయ అధ్యక్షులు రామారావు గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు తుళ్ల వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జి టి లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో

## ఓటు హక్కు కల్పించాలి!

హైదరాబాద్ : ప్రాథమిక పాఠశాలలకు పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలి!!-టి.పి.టి.యఫ్.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం 11-8-2024 రోజున వర్చువల్ పద్ధతిలో రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి,ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం.ప్రకాష్ రావు,అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవిందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, డి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శులు గుంటి ఎల్లయ్య, ఆత్రం భుజంగరావు, ఎస్. కవిత, ఎం. రాములు మరియు వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలుగా ఉన్న ఐదు డీఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి గారు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ నివేదికను తెప్పించుకొని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలని,భాషా పండితులు, పీఇటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయాలి. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి. కేజీబీవీ మరియు యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని,మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవో ద్వారా మ్యూచ్ వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏపీ సీఎం చంద్రబాబు తో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ భేటీ




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆయనతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వసతి మరియు దర్శనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర శాసన సభ్యుల ఉత్తర్వులకు అర్హత కల్పించాలని ఈ సందర్భంగా స్పీకర్ బాబుకు విన్నవించారు.

## నేటితో ముగియనున్న ఒలింపిక్స్ క్రీడలు..

హైదరాబాద్ :నిన్నటి తోనే ముగిసిన భారత్ పోరు.. ఈసారి ఒక రజత, ఐదు కాంస్య పథకాలు భారత్ కైవసం.. స్వర్ణ ఖాతా తెరవని భారత క్రీడాకారులు.. ప్రస్తుతం పతాక పట్టికలో 71వ స్థానం.. గతేడాదితో పోలిస్తే కాస్త నిరాశే.. పెరిగిన పోటీయే కారణమా..?! ఎప్పట్లాగే అగ్ర స్థానం కోసం అమెరికా, చైనాల హోరాహోరీ..!! అర్ధరాత్రి 12.30 నుండి ముగింపు వేడుకలు..

## విదేశాంగ శాఖ మాజీ మంత్రి కె నట్వర్ సింగ్ ఇక లేరు




న్యూ డిల్లీ ఆగస్టు 11 : విదేశాంగ శాఖ మాజీ మంత్రి కె నట్వర్ సింగ్ సుదీర్ఘ కాలం అస్వస్థత అనంతరం శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత మరణించినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. ఆయన వయస్సు 93 సంవత్సరాలు. నట్వర్ సింగ్ ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో మేదాంత ఆసుపత్రిలో కన్ను మూసినట్లు, రెండు వారాల క్రితం ఆయనను ఆ ఆసుపత్రిలో చేర్పించినట్లు వారు తెలిపారు. నట్వర్ సింగ్ 1931లో రాజస్థాన్ భరత్‌పూర్ జిల్లాలో జన్మించారు. ఆయన కెరీర్ దౌత్యవేత్త. నట్వర్ సింగ్ తన రాజకీయ జీవితంలో దౌత్యపరంగా అపార అనుభవాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఒక మహారాజా జీవితం నుంచి విదేశాంగ వ్యవహారాల్లో సూక్ష్మ నైపుణ్యాల వరకు అంశాలపై ఆయన విస్తృతంగా రచనలు చేశారు. తన విశిష్ట కెరీర్‌లో ఆయన పలు పదవులు అధిష్ఠించారు. దేశానికి నట్వర్ సింగ్ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు 1984లో పద్మ భూషణ్ పురస్కారం ప్రదానం చేశారు.'ఆయన కుమారుడు ఆసుపత్రిలో ఉన్నారు. ఢిల్లీలో జరపదలచిన అంత్యక్రియల కోసం మరి కొంత మంది కుటుంబ సభ్యులు ఆయన సొంత రాష్ట్రం నుంచి వస్తున్నారు' అని కుటుంబ ప్రతినిధి ఒకరు శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత 'పిటిఐ'తో చెప్పారు. కాంగ్రెస్ మాజీ ఎంపి అయిన నట్వర్ సింగ్ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో 2004-05 కాలంలో విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన పాకిస్తాన్‌లో హైకమిషనర్‌గా కూడా వ్యవహరించారు. ఆయన 1966 నుంచి 1971 వరకు ప్రధాని ఇందిరా గాంధీ కార్యాలయంలో బాధ్యతలు నిర్వర్తించారు. నట్వర్ సింగ్‌కు వెటరన్ రాజకీయ నాయకుడు రణ్‌దీప్ సుర్జేవాలా 'ఎక్స్' పోస్ట్‌లో నివాళి అర్పించారు. నట్వర్ సింగ్ 'ది లెగసీ ఆఫ్ నెహ్రూ: ఎ మెమోరియల్ ట్రిబ్యూట్', 'మై చైనా డైరీ 1956-88'తో సహా పలు గ్రంథాలు రచించారు. ఆయన ఆత్మకథ 'వన్ లైఫ్ ఈజ్ నాట్ ఇనఫ్'.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

-ఆ దిశగా ప్రభుత్వాన్ని ఒప్పించాలి

-ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కోరిన ఎస్టీయూ నేతలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,11 : సమాజ చైతన్యం కోసం తమ జీవితాలను తృణప్రాయంగా దారపోస్తున్న అర్హత గల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .. ఈ మేరకు ఆదివారం తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలుస్తున్న పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పనిచేస్తున్న 90 శాతం మంది జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయా జర్నలిస్ట్ ల కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా ఉచిత ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వం జర్నలిస్టుల కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆ దిశగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఎస్టియు నాయకులు శ్రీనివాసరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వత రెడ్డి, సదానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సీర్ణంచ రవీందర్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, నమస్తే ఉపాధ్యాయ పత్రిక కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పాలేపు శివ రామకృష్ణ ఉన్నారు.

# అయినాపూర్ గ్రామపంచాయతీ లో మోత్కూరు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది దానికి సంబంధించిన




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 12 గ్రామపంచాయతీ సెక్రెటరీ మోరీల చెత్త మట్టి తీసిన మట్టి తీసుకెళ్లి అక్కడ వేయడం జరిగింది. ఒక రోడ్డుకి ఏ మట్టి వేసి రోడ్డు వేశారో తెలియకుండా కార్మికులతో అక్కడ దొబ్బడం జరిగింది దయచేసి ఈ వర్షాకాలం సీజన్లో అనేక రకాల వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుంది. సెక్రటరీ కోరుకున్నది ఏమనగా గ్రామంలో పిచికారి అదే విధంగా దోమల పిచికారి ముందు చేయించాలని, అదేవిధంగా మోరీలు ఎక్కడైనా జామ్ అయినా దానిని వెంటనే రికవరీ చేయించాలి మట్టి కొట్టించి రోడ్డుపై ఉన్న నీటిని పోయేలా చేయించండి అని దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ ఒక్క ప్రకటన లో తెలపడం జరిగింది...

# భార్యను చంపడానికి ప్రయత్నించిన భర్త అరెస్టు

- అరెస్టు చేసిన సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి ఆగస్టు 11:నిందితుని వివరాలునీలం రాజు తండ్రి నారాయణ వయస్సు 33 సంవత్సరములు, ఇందిరమ్మ కాలనీ, సిద్దిపేట పట్టణం పై నిందితుడు తన భార్య నీలం అనిత, పై లేనిపోని అనుమానం పెట్టుకుని ఎట్లయినా చంపాలని నిర్ణయించుకుని నిన్న రాత్రి 8 గంటల సమయమున గ్రానైట్ రాయితో కనతపై తలభాగాన కొట్టగా తీవ్రమైన రక్తస్రావమైనది చుట్టుపక్కల వారు బంధువులు వచ్చి వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్లి అడ్మిట్ చేసినారు. భార్యను చంపడానికి ప్రయత్నించిన నీలం రాజును 24 గంటల లోపు అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనిత ఆరోగ్య పరిస్థితి గురించి సిద్దిపేట ఏసీపి మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు వెళ్లి పరామర్శించారు. మరియు గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 11:తాండూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నేత, ప్రముఖ వ్యాపార వేత్త, బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలోని మిత్రుడు,శ్రీ అచ్చుగట్ల ఉదయ్ కుమార్,కుటుంబ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాభినందనలు తెలిపిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# బీజేపీ మాజీ మండల అధ్యక్షుడిని పరామర్శించిన నేతలు



హుస్నాబాద్, ఆగస్టు 11 (తెలంగాణ కెరటం ప్రతినిధి)హుస్నాబాద్ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు వేముల ప్రభాకర్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి వేముల ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఆయన నఇంటి వెళ్లి యోగక్షేమాలను అడిగి , ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, పోట్లపెల్లి బూత్ అధ్యక్షులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వివిధ నాయకులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 12వికారాబాద్ జిల్లాలో ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ, ఎక్కడ ప్రజల సమస్యలు ఉంటే అక్కడ, నోరు లేని ప్రజలకు గొంతుకగా,పట్టుకున్న సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిక్కచ్చిగా నిలబడి పోరాడే నాయకుడు “ద లెజెండ్ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య” పుట్టినరోజు సందర్భంగా నేడు వారి అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు,ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పరిగి మరియు కొడంగల్ లో పుట్టినరోజు నిర్వహించడం ఘనంగా జరిగింది...

# అయినాపూర్ గ్రామపంచాయతీ లో మోత్కూరు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది దానికి సంబంధించిన



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 12 యువత రాజకీయంలో ప్రధాన పాత్ర వహించలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం నుండి మండల స్థాయి వరకు యువజన ఎన్నికలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఈనెల 14 నుండి రాష్ట్రంలో జరగబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా దౌల్తాబాద్ మండల అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న గోకఫసల్ వాద్ గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రప్ప ను విత్ ఐవైసీ యాప్ ద్వారా ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని యువకులను కోరారు.

# నూతన వధువు వదరాలను ఆశీర్వదించిన పట్లోళ్ల రామచంద్రారెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 12 దోమ మండల గుండాల గ్రామంలో వచ్చిన సెక్రటరీ వివాహం, హాజరు అయి నూతన వధూవరులకు వి రామచంద్రారెడ్డి దోమ దస్తయ్య లింగాయపల్లి దస్తయ్య తెలుయజేయడం జరిగింది కార్యక్రమం లో యువతరం సభ్యులు పాండు నందు నరేష్ తిరుపతి పాల్గొన్నారు

# కర్ణాటకలో రోడ్డు ప్రమాదం...కంగ్టి వాసి మృతి




తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 11సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన కర్ణాటక రాష్ట్రంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు కంగ్టి మండలం నాగూర్ (బి )గ్రామానికి చెందిన రమేష్ (30) ఈరోజు తెల్లవారుజామున తమ ఆరోగ్య దైవమైన బీదర్ జిల్లాలోని మైలార్ మల్లన్న క్షేత్రానికి వెళ్ళాడు. దర్శనం అనంతరం తిరిగి ప్రయాణంలో ఆటోలు వస్తుండగా ఆర్టిసి బస్సు ఢీకొన్న ఘటనలో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- మండలంలో బలమైన శక్తిగా బీఆర్ఎస్
- పార్టీ మారే ఆలోచన ఎవరికీ లేదు
- తప్పుడు వార్తలు నమ్మద్దు
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 11రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొన్ని రోజులుగా పలు పత్రికల్లో.. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారని ఊహాగానాలు వస్తున్నాయని, అలాంటి తప్పుడు కథనాలను నమ్మవద్దని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని, పార్టీ నిర్మాణం బలంగా ఉందని, ఎవరు కూడా పార్టీ మారే ఆలోచన చేయడం లేదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గౌరవెల్లి ఘనత బీఆర్ఎస్ దే..హుస్నాబాద్ నియోజకవర్గానికి తాగు, సాగు నీరందించే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేశామని, కేవలం కాలువలు తవ్వితే సరిపోతుందని గుర్తు చేశారు. 1.4 టీఎంసీ సామర్థ్యం నుంచి 8.23 టీఎంసీలకు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ బాబుకు దక్కుతుందని తెలిపారు. కాళేశ్వరం నీటితో ప్రాజెక్టు నింపేందుకు ఎత్తిపోతలను ట్రయల్ రన్ కూడా చేశామన్నారు. పూర్తి దశలో ఉన్న ప్రాజెక్టుకు తామేదో చేసినట్లు కాంగ్రెస్ నాయకులు గొప్పలకు పోతున్నారని, వాటిని ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా.. హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. పూర్తయిన గౌరవెల్లి నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కలిసిన

-ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్...





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు:11పారిస్ ఒలింపిక్స్ నుంచి తిరిగి వచ్చిన ప్రపంచ మహిళా బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ తన తండ్రి మహమ్మద్ జమీల్ అహ్మద్‌తో కలిసి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.గ్రూప్-1 పోస్ట్ మరియు తనకు కేటాయించిన 600 చదరపు గజాల స్థలం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రత్యేక చొరవ చూపిన షబ్బీర్ అలీ కి నిఖత్ జరీన్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ కనబరిచే క్రీడాకారులను అండగా నిలిచి ఆదుకునే విధానాలను ఆమె ప్రశంసించారు.ఆమెకు అందించిన ఉద్యోగం, భూమి మరియు ఇతర ప్రోత్సాహకాలు యువత తమ భవిష్యత్తు కోసం భయపడకుండా క్రీడలను కొనసాగించేలా ప్రేరేపిస్తాయని పేర్కొంది.పారిస్ ఒలింపిక్స్ 2024లో మెచ్చుకోదగిన ప్రదర్శన చేసినందుకు నిఖత్ జరీన్‌ను షబ్బీర్ అలీ అభినందించారు మరియు 2028 ఒలింపిక్స్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరిగే బాక్సింగ్ ఈవెంట్‌లలో ఆమె విజయం సాధించాలని ఆకాంక్షించారు మరియు ఆమె బాక్సింగ్ కెరీర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిరంతర సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చిన్నకోడూర్ పోలీసుల దాడి



దాడిలో 16,800 /- రూపాయలు ఐదు మొబైల్ ఫోన్లు మోటార్ సైకిల్ స్వాధీనంతెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి చిన్నకోడూర్ మండల కేంద్ర పరిధిలోని శేరిపల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూర్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 16,800/- రూపాయలు, 5 మొబైల్ ఫోన్, 5 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు పెండ్యాల రాజు 2 కొరవేణి రాజు ఇరువురి గ్రామం చౌడారం 3 పిట్టల లింగం, గ్రామం సికిందలాపూర్4 దండ్ల రాజు, గ్రామం మేడిపల్లి.5 పుల్లూరి రామాచారి, సిద్దిపేట పట్టణం.పరారీలో ఉన్న వ్యక్తిగోల్లెల ప్రశాంత్, గ్రామం మేడిపల్లిఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## నూతన గృహప్రవేశంలో తొలివెలుగు సీనియర్ జర్నలిస్టు నరసింహారెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రతినిధి 11: కోడంగల్ ప్రాంతవాసి నరసింహారెడ్డి అన్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యాగారి నర్సింహా, సింగల్ నర్సింహా, రాములు, శ్రీను పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్ట 11:మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మ్యాక సత్తయ్య (37) అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవకులు జానకి స్వామి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చరు. నిరుపేద కుటుంబం కావడంతో ఈ మేరకు స్వామి తనవంతు సహాయంగా 50 కోలోల బియాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. సత్తయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్వామి భరోసా ఇచ్చారు. మృతునికి భార్య ,ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు..సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మోకు మల్లారెడ్డి, అవినాష్ రెడ్డి, పిల్లిరాజు, చెవిటి యాదయ్య, బి. యాదగిరి, శ్రీకాంత్, అంజి గౌడ్,యాదయ్య, బాబు, సహదేవ్,అశోక్, వెంకటేష్ తదిదరులు పాల్గొన్నారు.

# చెదలు సత్యనారాయణకు ఘన సన్మానం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,11 : జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన చెదలు సత్యనారాయణను గంభీర్ పూర్ మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా కథలపూర్ మండలానికి చెందిన వ్యక్తి అధ్యక్షుడిగా గెలుపొందడం పట్ల సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా చెదలు సత్యనారాయణ మాట్లాడుతూ మున్నూరు కాపులు అందరూ కలిసి కట్టుగా వుండి, కులమంతా ఓకే తాటిపై నడిచి, ఆర్థికంగా, రాజకీయంగా కుల బంధువులందరూ బలపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలిచాల సత్యనారాయణ, ఆకుల నరసయ్య, కుల పెద్దలు జవ్వాజీ శ్రీనివాస్, సాయి కృష్ణ, చౌదరి లచ్చన్న, సత్యనారాయణ, రాజన్న తదితర కుల బంధువులు పాల్గొన్నారు

# ప్రగతి నగర్ ను పకృతి నగర్ చేసుకుందాం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11:ప్రగతి నగర్ కాలనీని ప్రకృతి నగర్ గా మార్చుకుందామని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు ప్రగతి నగర్ లో స్వచ్ఛధనం- పచ్చధనం కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ ... స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు మానవ మనుగడకు జీవనాదారం అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను నాటాలని అలాగే పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వాటిని రక్షించాలని సూచించారు, కాలనీలో కుక్కల బేదద ఉందని చెప్పగా కుక్కల బెదద లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. పార్క్ డెవలప్మెంట్ విషయంలో ఎల్లవేళలా కాలనీవాసులకు మా వంతు సహాహ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, పట్టణ కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి, వనిత రామ్మోహన్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు...

# రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర విజయవంతం చేయండి.యూత్ అధ్యక్షులు కల్లూరు గోవర్ధన్.




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.మక్తల్ నియోజకవర్గం లో సోమవారం జరగబోయే రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నాయకత్వంలో జరుగుతున్నటువంటి ఈ ర్యాలీలో ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ కార్యకర్త నాయకులు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా యువజన కాంగ్రెస్ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుంతలి రవికుమారు మక్తల్ మండల అధ్యక్షులు కల్లూరి గోవర్ధన్ అదేవిధంగా కృష్ణ మండల అధ్యక్షులు సురేష్ యువజన కాంగ్రెస్ నాయకులు ఆలంపల్లి రమేష్ శేఖర్ నరసింహా సర్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న విజయ దండోర యాత్రను విజయవంతం చేయండ



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 11:బండారి సురేందర్ మాదిగ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఆగస్టు 13న ఢిల్లీ కోటపై విజయకేతనం ఎగరవేసిన ఎస్సీ వర్గీకరణ రథసారథి మందకృష్ణ మాదిగ కి పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని మాదిగలకు మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సాధించి రాజ్యాంగఫలాలను మోసుకొస్తు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి హైదరాబాదులో అడిగిడుతున్న మహనీయునికి ఘనంగా మాదిగలు మాదిగ ఉపకులాలు స్వాగతించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద రాజు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు , గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి , కొట్టే శివ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, సోంపల్లి అన్వేష్, కొట్టే అంతోని, సోంపల్లి సాయి కిరణ్, సోంపల్లి రాఘవ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంపదను దోచుకోవడమే కాంగ్రెస్ ప్రజా పాలనా?

-అక్రమ ఇసుక దందాలకు తెరలేపిన కాంగ్రెస్ నాయకులు

-ఇటుక బట్టీల యజమానులతో వసూళ్లకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులు.

-ఆ ఎమ్మెల్యే పిఎ చెప్పిందే ఆట పాడిందే పాట.

-మాగనూరు,వర్కూరు వాగులో నుండి అక్రమ ఇసుక దందా?


-అక్రమార్కులకు అండగా రెవెన్యూ,పోలీసు అధికారులు!

-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.ప్రజా పాలన పేరుతో అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక దందాలతో ప్రభుత్వ సంపదను దోచుకుంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.ఆదివారం మక్తల్ నియోజకవర్గంలోని, మాగనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయకులు మాగనూరు, వర్కూరు వాగులో నుండి అక్రమ ఇసుక తరలిస్తూ కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కొల్లగొడుతున్నారని ఆరోపించారు.ఇసుక అక్రమ రవాణాకు రెవెన్యూ,పోలీసు అధికారులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇటుక బట్టీల యజమానులతో వసూళ్లు చేస్తూ, మక్తల్ పట్టణంలో ప్రభుత్వ,వక్ఫ్ బోర్డు భూములను సైతం ఆక్రమించి వెంచర్లు వేసి విక్రయిస్తున్నారని త్వరలోనే అధికార పార్టీ నాయకుల బాగోతాలు ప్రజల ముందు పెడతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్న ఇందిరమ్మ,ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్ర శేఖర్,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, నియోజకవర్గ ఇంచార్జి పాలెం వెంకటయ్య, మాగనూర్ మండల అధ్యక్షులు సగరం రమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు,నీలా రెడ్డి,అనిల్, అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం మల్లేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కతలప్ప కూతురి వివాహని హాజరై నూతన వధూ వరుల ఎమ్మెల్యే వాకడు శ్రీహరి ఆశీర్వదించినరు.మల్లెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్ ధర్మరాజు తోపాటు వివాహా కార్యక్రమంలో మక్తల్, ఉట్కూరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి


# టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ముఖ్యమంత్రికి మనవి



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 11 ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ హైదరాబాద్ లో నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. గ్రామం మండలం నియోజకవర్గం జిల్లా/పార్లమెంట్ రాష్ట్రములో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలని ముందుగ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని తర్వాత గ్రామం మండలం నియోజకవర్గంలో జిల్లా/ పార్లమెంట్ రాష్ట్ర కమిటీ లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి వివరిస్తూ ప్రార్థించినారు ముంజ వెంకటరాజ్యం గౌడ్ రిటైర్డ్ పిఎస్ హెచ్ఎం గ్రామం ముప్పారం మండలం ధర్మసాగర్ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గం వరంగల్ పార్లమెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్స్ గ్రహీత టిడిపి అనుబంధ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు నాడు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం తెలంగాణ, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,11 : పెద్దపూర్ గురుకుల విద్యార్థుల మరణాలపై సానుభూతి కాదు నష్టపరిహారం చెల్లించి, సౌకర్యాలు కల్పించాలని ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం కోరుట్ల నియోజకవర్గంలోని మేట్పల్లి మండలం పెద్దపూర్ లో పదమూడు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అయి అనేక సంవత్సరాలుగా విజ్ఞాన బండగారంగా వెలుగొందుతున్న గురుకులంలో ఈ మధ్య జరుగుతున్న విద్యార్థుల మరణాలు, అసౌకర్యలపై పేట భాస్కర్ సంఘ నాయకులతో కలిసి గురుకులం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గురుకులాల జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, ఇంచార్జీ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డిని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేట భాస్కర్ మాట్లాడుతూ ఐదువందల నల్బై మంది విద్యార్థులు కలిగిన గురుకులంలో పదిహేను రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థులు గణదిత్య, అనిరుధ్ లు మరణించడం మరికొందరు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధకరమని, చనిపోయిన పిల్లలకు వెంటనే నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని పేట భాస్కర్ డిమాండ్ చేశారు. అపరిశుభ్రంగా వున్న గురుకులంలో తమ పిల్లలు వద్దని తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనతో పిల్లలను ఇంటికి తీసుకవెళ్లారని, ప్రజాప్రతినిధులు, అధికారులు కేవలం సానుభూతి ప్రకటించి మమ అనకుండా పాములకు నిలయమైన గురుకులంలో పూర్తి శుభ్రతతో సౌకర్యాలు కల్పించాలని కోరారు. నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులను శిక్షించి, విద్యార్థులకు నూతన భవనాన్ని అందుబాటులోకి తేవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గురుకులానికి పూర్వవైభవం తేవాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ నాయకులు కోరుట్ల మున్నురుకాపు అమ్ సంఘ అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, పిసర్మేన్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్యాల రాజేందర్, జేఏసీ, టిఎవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజయ్య, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు మునుగురి లక్పతి, మేట్పల్లి, కోరుట్ల అధ్యక్షులు శనిగారపు రాజేష్, బాలు మండల అధ్యక్షులు జాగర్ల రాజయ్య, నాయకులు అల్లం రాజేష్, అబ్బాస్, సాజిద్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ వివేక్ వెంకటాస్వామి అభినందనలు తెలిపిన సదానందం యాదవ్.



తెలంగాణ కెరటం, ఆగస్టు 11, మందమర్రి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి సీనియర్ నాయకులు బండి సదానందం యాదవ్ అభినందనలు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో వర్షాకాలంలో కాలానికి నీరు వచ్చి చేరిందని వర్షం నీరు వాళ్ళ ఇల్లాల నుండి బయటకు రాని పరిస్థితి ఏర్పడిందని నిత్యవసర సరుకులకు పాఠశాలకు వెళ్లాలన్న విద్యార్థులు ఇబ్బందులు పడేవారని రోడ్డు మార్గం బాగాలేక కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడ్డారని చివరికి ఈ విషయాన్ని స్థానికులు నాకు తెలపడంతో నేను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ సార్ కు తెలిపారని వెంటనే ఆగమైగల మీద ఎమ్మెల్యే సార్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఈ రోడ్డును రిపేర్ చేయించాలని మరమ్మతులు చేయించారని ఆయనకు రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు కాక కుటుంబం అంతా ప్రజల కోసం ప్రజల సమస్య పరిష్కారం కోసం తపిస్తారని ఆయన పేర్కొన్నారు వారు ఇలా పురుషుగ సంతోషాలతో ఉండాలని ప్రజల దీవెనలు ఎప్పుడు వారికి ఉంటాయని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అద్వాన్న రహదారులకు మోక్షమెప్పుడు.....సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ కుమార్ గౌడ్..



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి:మండల పరిధిలోని ఆయ గ్రామాలకు వెల్లే రహదారులు అద్వాన్నగా మారాయని ఈ రహదారులకు మోక్షం ఎప్పుడు లభిస్తుందని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండల పరిధిలోని పులిమామిడి నుండి చిన్నపొర్ల గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని ఈ రహదారి పులిమామిడి లోని కోటపక్క వీధి ప్రారంభం నుంచి చిన్నపొర్ల వెళ్లే రహదారిలో సుమారు కిలోమీటరు మేర అదేవిధంగా చిన్న పొర్ల ప్రారంభ రహదారి కూడా ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి అధ్వాన్న%శీ%గా మారి ద్విచక్ర వాహనాలు కూడా తిరుగలేని పరిస్థితి దాపురించిందని ఆయన తెలిపారు.ఈ రహదారి మంచిగా అయితే అటు కొల్లూర్, చిన్నపొర్ల,ెపెద్దపొర్ల గ్రామ ప్రజలకు పులిమామిడి మీదుగా జక్లేర్ అంతరాష్ట్ర రహదారికి చేరుకోవడానికి సుమారు 20 కిలోమీటర్ల దూర భారం తగ్గుతుందని తెలిపారు.తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ఇక్కట్లు తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# తాగునీటి సమస్య పరిష్కరించిన అధికారులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 11):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం సురాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మాడాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ శిరిడి రాకపోవడంతో అధికారులు స్పందించి ఆదివారం వాటర్ ట్యాంక్ దగ్గర మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీని పరిశీలించి, మరమ్మతులు మరమ్మతు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులు,ఎంపీఓ చంద్రశేఖర్, ఏ ఈ .బలరాం, పంచాయతీ కార్యదర్శి లలిత జిపి సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతతో కొట్టుమిట్టాడుతున్న భీంగల్ "డబుల్ బెడ్ రూమ్" కాలనీవాసులు

-అధికారులకు మొరపెట్టుకున్న స్పందిస్తలేరు

-జిల్లా కలెక్టర్ గారు మీరైనా మాసమస్యలు పరిష్కరించండి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 11 :నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలకేంద్రంలో గల డబుల్ బెడ్ రూమ్, కెసిఆర్ కాలనీ వానులు పలు నమస్యలతో కొట్టు మిటాడుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో అపరిశుభ్రత, చెత్త చెదారం, సీ.సీ. డ్రైనేజీలలో నీటి నిల్వ, డబుల్ బెడ్ రూమ్ కాలనీ ముందు ఆవరణలో చిరుజల్లులు కురిసిన నీరు బయటకు వెళ్లకుండా చెరువుల తలపించే విధంగా నీరు నిలిచి ఉండి, దోమలు పెరిగి పోతున్నాయని, దీంతో కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు వాపోతున్నారు. గత ఏడాది క్రితం భీంగల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ప్రారంభించి లబ్ధిదారులకు ఇల్లు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నివసిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు గ్రామపంచాయతీ గాని, మున్సిపల్ అధికారులు గాని వచ్చి పరిశీలించి నా దాఖలు లేవని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు, మండల అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించిన, పారిశుధ్యం పై దృష్టి సారించడం లేదని, దీంతో విష జ్వరాలతో కాలనీ వానులు బాధపడుతున్నామని పేర్కొన్నారు. మరిన్ని సీ.సీ.డ్రైనేజీలు, ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ కాలనీ ఆవరణలో చుట్టూ ప్రాంతంలో నీటి నిల్వ లేకుండా, మోరం పోసి చదును చేసి చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా పూర్తి స్థాయి కాలనీ ఆవరణలో సీ.సీ. ఏర్పాటు చేయాలని, పలు సౌకర్యాలు కల్పించాలని భీంగల్ పట్టణ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డబుల్ బెడ్



రూమ్ లో గల కాలనీవాసుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని, తమకు సౌకర్యాలు కల్పించి అనారోగ్యానికి గురికాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు పత్రిక ముఖంగా వేడుకుంటున్నారు.

# వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధి నిర్ధారణ కార్యక్రమం.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 11): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లయన్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వాకర్స్ మధు మోహ నిర్ధారణ కార్యక్రమం లో డాక్టర్. యు లింగాచారి , యు. వెంకటేశ్ , లింగారెడ్డి, మరియు డాక్టర్ కిష్టయ్య గౌడ్ లు దాదాపు 150 మంది వాకర్స్ కు టెస్టులు చేసి వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మొక్తాల వెంకటేష్ , సెక్రటరీ పోల శ్రీనివాస్, ట్రిజరర్ శివ శంకర్, శివ్వ శ్రీనివాస్ నరసింహ రావు, చంద్ర కుమార్, నరేష్, గణపతి , కటకం రఘు, మరియు వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కొండూరు భగీర్ నాథ్ , అధ్యక్షులు చందు నాయక్ , సెక్రటరీ రమేష్ , ట్రెజువరర్ నగేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# సమాన హక్కులు,సంపాద కలిగిన సమాజంకై కృషి చేద్దాం.

-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాములి




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి నేటి పెట్టుబడుదారి సమాజంలో మనుషులందరికీ సమాన హక్కులు,సమాన సంపద ఉండదని పాలకవర్గాలు అలా ఉండనీయవని కాబట్టి సమాన సంపద,సమాన హక్కులు, శ్రమకు తగ్గ ఫలితం అందే సమ సమాజానికై మనమందరం పోరాటం చేయాలని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము అన్నారు.సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ నారాయణపేట డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు నారాయణపేట మండలంలోని, కోటకొండ గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ క్లాసులకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ ప్రారంభ ఉపన్యాసం చేయగా చారిత్రక భౌతిక వాదం అనే క్లాసును బి.రాము బోధిస్తూ ఆదిమ సమాజంలో మనిషి తాను బ్రతకడం కోసం ఎలాంటి దోపిడీ లేకుండా మనుగడ సమానం ఆహారం స్వీకరించి సమానంగా పంచుకొని తిన్నారు.క్రమంగా ఆహారం అవసరానికి మించి పొగుపడిన తర్వాత దానిమీద అధికారం ప్రారంభమయ్యింది ఆహారం కోసం వేటాడే సమయంలో ఒక గుంపును మరో గుంపు ఓడించి,ఓడిన గుంపును బానిసలుగా చేసుకొని బానిస సమాజంగా అనంతరం భూస్వామ్య సమాజంగా తర్వాత పెట్టుబడి దారి సమాజంగా ప్రస్తుతం నడుస్తున్నది ఇది చరిత్రక పరిణామం అన్నారు.ప్రస్తుత పెట్టుబడి దారి సమాజంలో మనిషి నాగరికంలో ఎంత అభివృద్ధి జరిగినా దోపిడీ రోజుకు రోజుకి ఎక్కువనే అవుతున్నది.కానీ దోపిడీ పోవడం లేదు 10% మంది చేతుల్లో సంపద అధికారం పొగబడి ఉంది.సంపద కోసం అధికారాన్ని మతాన్ని అడ్డం పెట్టుకుంటున్నారు.ఒకనాడు ఆహారం వేట కోసం తయారు చేసుకున్న ఇల్లంబులను అభివృద్ధి చేసి రాజ్యాల అక్రమాల కోసం వాడుతున్నారు.అందులో భాగంగానే మొదటి రెండవ ప్రపంచ యుద్ధాలు వచ్చాయి మొత్తం మాటన అధికారం చలయిస్తూ అదే అధికారం మాటున మతం నమ్ముకున్న ప్రజలను దోపిడీ చేస్తున్నారు అని అన్నారు.ఈ సమాజం కులాలు,మతాలు స్త్రీ పురుష అసమానతలతో,ధనిక పేద అంతరాలతో నిండిపోయి కూలిపోయింది.ఈ సమాజంలో విద్య,వైద్య,అధికారం సంపద అని అందరికీ దక్కాలంటే చైతన్యవంతమైన మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దోపిడీ వ్యవస్థను కూల్చడం కోసం ప్రజలు ఏకం కావాలన్నారు.ఈ క్లాసులకు పార్టీ మండల కార్యదర్శి బి.నరసింహ అధ్యక్షత వహించారు.ఈ క్లాసులలో పార్టీ జిల్లా నాయకులు యాదగిరి, కాలేశ్వర్,విజయలక్ష్మి,బి. రాము,డివిజన్ నాయకులు కె.నర్సింలు, ప్రశాంత్, హాజీమలగ్, నారాయణ, సాయికుమార్, అంజి, ఏ.నరసింహ, బాలకృష్ణ, రాములు వీరితో పాటు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మా భూములు పార్మ కంపెనీ ఇవ్వం అంటు రైతులు గంత కొన్ని రోజులుగా ధర్నా చేపట్టారు రైతులకు మద్దతు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (ఆగస్టు11)దుద్యాల్ : కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల్ మండలంలో అభివృద్ధి పేరుతో రైతులు,పేదల భూములు లాక్కోవడాన్ని వెంటనే ఆపాలని పేదల భూములు తీసుకోకుండా ఏ ప్రాంతంలో ఎటువంటి నష్టం లేని కంపెనీలు పెట్టి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ శాస%శీ% రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్, తెలంగాణ ఉ ద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరాన్ పల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి మాట్లాడుతూ...ఫార్మ కంపెనీ పేరుతో హకింపేట్-505, పోలేపల్లి-130ఎకరాలు,లగచర్ల,పులిచర్ల లలో తాండ,రోటిబండా తాండలో 643ఎకరాలు మొత్తం 1274 ఎకరాలు సేకరించడానికి ఇప్పటికే నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. రైతులు,పేదల సమ్మతి లేకుండా బలవంతంగా భూ సేకరణ చేస్తే ఊరుకునేది లేదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. గత ప్రభుత్వాలు ఈలాంటి రైతు,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం, ప్రజలకు ,రైతు,వ్యతిరేక విధానాలు ప్రభుత్వము అవలంభిస్తుంది.. ఇది సరైన పద్ధతి కాదని అన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో 1154 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి అన్యక్రాంతమైంది. కానీ అధికార యంత్రాంగం అట్టి భూముల జోలికి పోకుండా పేదల,సన్నకారు,చిన్న కారు రైతులకు అన్యాయం చేస్తున్నారు అన్నరు .దాంతో పాటు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్డ్ భూములలో సాగులో ఉన్న సాగుదారులకు పట్టా పాస్ బుక్ లో ఇవ్వాలి. ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని భవిష్యత్తులో పేదల భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రణాళిక రూపొందించి పోరాటాలకు సన్నదం కావడానికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమ్‌లు,మధుసూదన్ యాదవ్, మడిగా శ్రీనివాస్, నరేష్ గౌడ్ ,మల్లేష్, నర్సిములు, బసప్ప, మణికంఠ గౌడ్, నారాయణ, వెంకటయ్య, శివకుమార్, గోపాల్ నాయక్ భూ బాధితులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూలవరులను చూపడం సరికాదు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 11:ప్రముఖ శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న మూల విరాట్టులను సామాజిక మాధ్యమాలలో చూపటం వల్ల స్వామివారి ప్రతిష్టకు భంగం కలుగుతుందని నేటి నుంచి గర్భలయంలో ఎలాంటి ఫోటోలు తీయరాదనీ దేవాదాయ శాఖ ఆదివారం ఆదేశాలు జారి చేసింది. ఈ సందర్బంగా ఆలయ ఈఓ బాలాజీ మాట్లాడుతూ.. ఈ ఆదేశాలను అందరు పాటించాలని దీని వల్ల ఆలయ ప్రాధాన్యత పెరుగుతుందని అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు.

## కొంతంపల్లి కిష్టయ్య కుటుంబానికి ఆర్థిక సాయం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 11: మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి కిష్టయ్య శనివారం రాత్రి మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబానికి 4000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశాడు. ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయనతోపాటు బుదయ్య, రమేష్, సాలమన్, రాములు, బాబు, రామస్వామి గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఇది రోడేనా... తరచూ ప్రమాదాల గురి చేస్తున్న రోడ్డు.

-మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు రోడ్డు వెడల్పుల్లో భాగంగా అక్కన్నపేట భారత్ పెట్రోల్ బంకు వద్ద కంకర పోసి వదిలేశారు.

-వెంటనే బాగు చేయాలని అక్కడిపేట గ్రామానికి చెందిన వాహన చోదకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 11:మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు రోడ్ల వెడల్పు లో బాగంగా, అక్కన్నపేట భారత్ పట్రోల్ వద్ద రోడ్డు తవ్వి కంకరపోసి వదిలేసి దాదాపు నాలుగు నెలలు దాటుతున్న అలాగే వదిలేసారు. దీనితో వాహన చోదకులు నానా అవస్తలు పడుతున్నారు, పలుమార్లు రాత్రి పూట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాదుడే లేడు. తరుచుగా ప్రజాప్రతినిదులు, జిల్లా స్థాయి , రాష్ట్ర స్థాయి అధికారులు ఈ రోడ్డు ద్వారా వెల్తూవుంటారు కాని ! చర్యలు లేవు. ద్వీ చక్రవాహనదారులైతే చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే మాత్రం గుంతలు వర్షపు నీటితో నిండి ప్రమాదాలకు గురికావల్సి వస్తుంది

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 11):ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం మాట్లాడుతూ భారత రాజ్యాంగం 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీలను విభజించే అధికారం సుప్రీంకోర్టుకు లేదని, రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల గవర్నర్ల ద్వారా పార్లమెంట్లో చర్చించిన తర్వాతే పార్లమెంట్లో తీసుకున్న తీర్మానానికి అధికారం ఉంటుందని, అది వన్ బై త్రీ మెజారిటీ కేవలం ఇది నరేంద్ర మోడీ కుట్రలో భాగంగా మాత్రమే వర్గీకరణకు సుప్రీంకోర్టులో ఉన్నటువంటి జడ్జెస్ను ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నట్లు మందకృష్ణనే స్వయంగా ప్రధాని మోడీ దగ్గర ప్రెస్ మీట్ లో చెప్పారని, అంటే ఇక్కడ చట్టం పనిచేయలేదని, ఇక్కడ తీర్పుకు సంబంధం లేదని, ప్రధాని మోడీ వల్లనే వర్గీకరణ జరిగిందమీ, భారత రాజ్యాంగం ప్రకారం ఉ న్నతమైనటువంటి పదవిలో ఉన్నటువంటి వ్యక్తి రాగద్వేషాలకు అతీతంగా ఉంటానని ప్రమాణం చేసినటువంటి వ్యక్తి ఈ విధంగా చేయడం ఎంతవరకు నబబు అని ప్రశ్నించారు. దేశ ప్రజలు రాష్ట్ర ప్రజలు అచ్చంపేట ప్రజలు గమనించాల్సిందిగా వక్రమైన తీర్పును వ్యతిరేకిస్తూ ధర్నా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలమహానాడు ప్రతినిధులు, నియోజకవర్గ మండలస్థాయి, ప్రతినిధులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాధురి కారుతో ఢీకొట్టిన వాహనం ఎవరిదో తెలుసా?

వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వివాదంలో రోజుకో ట్విస్ట్ జరుగుతోంది. దువ్వాడ ఇంటి వద్ద శ్రీనివాస్ భార్య వాణి, కుమార్తెల ఆందోళన ఓ వైపు కొనసాగుతుంటే.. మరోవైపు ఆదివారం కీలక ఘటన జరిగింది. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వివాదంలో కీలకంగా ఉన్న దివ్వెల మాధురి.. గాయపడ్డారు. శ్రీకాకుళం జిల్లా పలాస జాతీయ రహదారిపై తన కారుతో మరో కారును ఢీకొట్టి మాధురి ఆత్మహత్యకు యత్నించారు. అయితే, ఈ ప్రమాదంలో ఆమె స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కానీ, ఈ ఆత్మహత్యాయత్నంతో మాధురి ఈ వివాదాన్ని మరో మలుపు తిప్పారు. శ్రీనివాస్ భార్య వాణి, పెద్ద కుమార్తె హైందవి టెక్కలిలో దువ్వాడ శ్రీనివాస్ ఇంటి ముందు ఆందోళన చేస్తున్నారు. శనివారం రాత్రి అక్కడే నిద్రించారు. దువ్వాడ శ్రీనివాస్ ఇంటి ముందు ఉన్న కారు షెడ్‌లో తాత్కాలికంగా మంచాలు, చైర్లు ఏర్పాటు చేసుకున్నారు. తల్లీకూతుళ్లు ఇద్దరూ అక్కడే బైఠాయించి తమ నిరసనను తెలియజేస్తున్నారు. వీరిద్దరితో పాటు వాణి తండ్రి సంపతిరావు రాఘవరావు, మరికొంత మంది సానుభూతిపరులు అక్కడే ఉన్నారు. వీరికి అండగా నిలబడేందుకు వాణి సొంతూరు లింగలవలసకు చెందిన మహిళలు కూడా అక్కడికి చేరుకున్నారు.దువ్వాడ శ్రీనివాస్ తమకు అన్యాయం చేశారని.. దివ్వెల మాధురి అనే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఆయన భార్య వాణి ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. దువ్వాడ శ్రీనివాస్ ఇంటి ముందు రెండు రోజుల క్రితం ఆయన కుమార్తెలు ఇద్దరూ ఆందోళన చేయడంతో ఈ విషయం బాగా హైలైట్ అయ్యింది. ఆ తర్వాత వాణి, మాధురి వరుసగా మీడియా ముందుకు వచ్చి ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శనివారం వాణి, ఆమె కుమార్తెలు, కుటుంబ సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేయడంతో అక్కడ గొడవ జరిగింది. భార్య, బిడ్డల మీద దాడి చేసేందుకు సైతం శ్రీనివాస్ ప్రయత్నించారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 11:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ విద్య మీద ప్రత్యేక చొరవలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మొదటి దశలో భాగంగా పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థుల మెరుగైన శిక్షణ అందించాలని హైదరాబాద్ కి చెందిన బెస్ట్ చైల్డ్ స్వచ్ఛంద సంస్థ తో కలిసి 3 పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ లు అందించి వారికీ ప్రత్యక శిక్షణ ఇచ్చేందుకు ఒప్పించడం జరిగింది

ఈ కార్యక్రమంలో భాగంగా బెస్ట్ చైల్డ్ నిర్వాహకులతో కలిసి 3 పాఠశాలలను పరిశీలించారు..అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ నా 5 ఏళ్ళ పాలనా ముగిసే సరికి నియోజకవర్గం లోని ప్రభుత్వ విద్యాను రాష్ట్ర స్థాయి లో మొదటి వరసలో ఉండేలా చూస్తున్నాని. అదే నా లక్ష్యం అని అన్నారు... బెస్ట్ చైల్డ్ సంస్థ తో ఈ ప్రక్రియ ప్రారంభం అయిందని మరిన్ని స్వచ్ఛందా సంస్థలతో కలిసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా ప్రయత్నిస్తానని తెలియచేసారు కార్యక్రమం లో శాసనసభ్యులతో పాటు బెస్ట్ చైల్డ్ సంస్థ నిర్వాహకులు,పాఠశాల ఉపాధ్యాయులు, మరియు తదితరులు పాల్గొన్నారు

# అమెరికా భద్రతకు ట్రంప్ ప్రమాదకారి

అమెరికా భద్రతకు డొనాల్డ్ ట్రంప్ ఎంతో ప్రమాదమని అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను గుర్తుపెట్టుకోవాలన్న ఆయన.. ఈ ఎన్నికల్లో ఒకవేళ ట్రంప్ గెలిస్తే ఏం జరుగుతుందో చూడండన్నారు. "అమెరికా భద్రతకు ట్రంప్ నిజమైన ప్రమాదకారి. ప్రపంచ చరిత్రలో ప్రస్తుతం మనం టర్నింగ్ పాయింట్‌లో ఉన్నాం. ప్రజాస్వామ్యం ఎంతో కీలకం" అని అమెరికా మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగస్టు 11: విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. మర్కుక్ మండలంలోని చేబర్తి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 2007-2008 బ్యాచ్ ఆదివారం రోజున గణేష్ పల్లిలో ఒక ప్రవేట్ గెస్ట్ హౌస్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంతో 16 సంవత్సరాల తర్వాత నాటి వారంతా ఒకచోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఆటపాటలు, డ్యాన్సతో సందడి చేశారు. వారు ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని మాట్లాడుకున్నారు. ఇకనుంచి అందరం టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్లు బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గాలేష్, మహేష్, నాగరాజు, అశోక్, బాలకృష్ణ, రాంచంద్రం, మధు, నరేష్ ,కనకయ్య, సుధాకర్, సంతోష, రమాదేవి ,రజిని, శ్రీకన్య, సత్యనీల, తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలు వేశారు.. నిర్మాణాలు మర్చారు.

**-రామాయంపేట అభివృద్ధి ఎన్నడు.**

**-ఉన్న ఐ బి ని కూల్చివేశారు ఆ స్థానంలో మూడు భవనాలు నిర్మాణానికి శిలాఫలకాలు వేశారు.**

**-వెక్కిరిస్తున్న శిలాఫలకాలు ప్రభుత్వం వెంటనే పట్టించుకోని భవన నిర్మాణాలు పూర్తి చేయాలి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 11: శిలాఫలకాలు వేశారు. నిర్మాణం మార్చారు. మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని ఐబి స్థానంలో పట్టణ అభివృద్ధి కోసం ఐబి ఇతర కార్యాలయం నిర్మాణానికి ఎన్ని లైన్లు ఏడాది పూర్తయిన నేటివరకు శిలాఫలకలు అలాగే ఉండి వెక్కిరిస్తున్నాయి. వెంటనే భవన నిర్మాణానికి నిధులు విడుదల చేసి భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారు. శిథిలమవుతున్న శిలాఫలకాలు అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఎవరూ పట్టింపు లేకుండా భవన నిర్మాణాలు చేయడం లేదు. శిలా ఫలకాలకే పరిమితమైనఅభివృద్ధి !రామాయంపేటమున్సిపాలిటీలో అభివృద్ధిశిలా ఫలకాలకే పరిమితమైంది. గత ప్రభుత్వంమున్సిపాలిటీకిటియుఎఫ్ఎస్ఐడిసి ద్వారా రూ. 10కోట్లు, స్పెషల్ డెవలప్మెంట్ స్కీం ద్వారా రూ. 25 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలుచేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంనిధులు నిలిపివేయడంతో అభివృద్ధి శిలాఫలకాలికేపరిమితమైంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిఅభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పట్టించుకోని భవనాలు నిర్మించాలని రామాయంపేట పట్టణ ప్రజలు, మండల ప్రజలు కోరుతున్నారు.

## సగరులు రాజకీయంగా చైతన్యవంతం కావాలి.

**-సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 11సగరులు రాజకీయంగా ఎదిగేందుకు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఆదివారం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ మాత ఆలయ సమీపంలో జరిగిన జిల్లా సగర సంఘం ఎన్నికల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సగరులను ఉద్దేశించి శేఖర్ సగర మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలలో సగరుల చైతన్యాన్ని ప్రదర్శించి రాజకీయంగా ఎదగాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు సముచిత స్థానం కల్పించే రాజకీయ పార్టీలను ఆదరిస్తామని, సగరులను రాజకీయంగా విస్మరించే రాజకీయ పార్టీలను ఓడించడానికి ఏకమవుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగరులను మరింత చైతన్యవంతులను చేసే క్రమంలో అన్ని జిల్లాలలో పాలకవర్గాలను నూతనంగా ఏర్పాటు చేసి సంఘాన్ని పటిష్టపరిచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, రాష్ట్ర నాయకులు రవీందర్ సగర, శ్రీకాంత్ సగర, పోచయ్య సగర, జిల్లా కోశాధికారి సంధిల సాయిలు సగర, మాజీ జిల్లా అధ్యక్షులు ఓంకార్ సగర, జిల్లాలోని దాదాపు 60 గ్రామాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా సగర సంఘం నూతన కమిటీ. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర సమక్షంలో మెదక్ జిల్లా సగర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎనికైంది. జిల్లా అధ్యక్షుడు గా సందిల సాయిలు సగర, ప్రధాన కార్యదర్శిగా మర్కు నగేష్ సగర, కోశాధికారిగా ధ్యాప బాలకృష్ణ సగర నియామకం. జిల్లా యువజన సంఘం. అధ్యక్షులుగా ప్పరి శ్రీనివాస్ సగర, ప్రధానకార్యదర్శిగా వగ్గు శ్రీకాంత్ సగర, కోశాధికారిగా ఉప్పరి సాయిలు సగర నియమితులయ్యారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహకారం.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి ఆగస్టు(11)దూల్మిట్ట మండలము లింగాపూర్ గ్రామానికి చెందిన మీస నర్సింహాలు మరణించిన విషయం తెలుసుకున్న జడ్పీఎస్ఎస్ దూల్మిట్ట స్నేహితులు ఎవరికి తోచిన సాయం వారు చేస్తూ, వారి మిత్రులు అకస్మిక మరణం చెందడంతో, సహృదయంతో మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. నర్సింహులు కూతురు నవ్య శ్రీ పేరు మీద కిసాన్ వికాస్ పత్రు ఖాతాలో 55,000, రూపాయలు ఫిక్స్ డిపాసిట్ చేసి వాళ్ళ కుటుంబానికి అండగా నిలిచారు, ఎస్ఎస్సి 2005 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు వాళ్ల కుటుంబానికి సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో శేవెళ్ల సంపత్, శేవెళ్ల కృష్ణ , చిరంజీవి, రమేష్ , రాజు, సాగర్, ఇరుముళ్ళ అశోక్, ఇస్లావత్ చిరంజీవి, లింగాల సాగర్, వీధిగారి రమేష్, చామంతుల రమేష్, నర్మేట రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెత్త కుప్పల నడుమ పరిగి కూరగాయల మార్కెట్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి12పరిగి పట్టణ ప్రాంతం లో శుక్రవారం శనివారం కూరగాయల మార్కెట్ జరిగినప్పటికీ. పరిగి పట్టణ ప్రాంతంలో ప్రతిరోజు నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ యార్డ్ లోని కూరగాయల మార్కెట్ ప్రాంగణం మొత్తం చెత్త చెదరాలతో నిండి ఉంది అంత చెత్త పేరుకుపోయిన పరిగి మున్సిపాలిటీ అధికారులకు కనబడటం లేదా అని కూరగాయల క్రయ విక్రయ దారులు మండిపడుతున్నారు...

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల ప్రారంభం



తెలంగాణ కెరటం, ఆగస్టు 11, మందమర్రి మంచిర్యాల జిల్లా మందమర్రి లక్ష్మీ భవన్ గార్డెన్ లో (బీఎంర్ ) కరాటే మాస్టర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహించారు.

ఈ పోటీలకు గాను 15 జిల్లాల నుండి 500 మంది విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి ఐ శశిధర్ గారు. ఎస్ ఐ రాజశేఖర్ చేతనపల్లి మున్సిపల్ కౌన్సిలర్ పొలం సత్యనారాయణ లక్ష్మీ భవాని గార్డెన్ ప్రోప్రైటర్ రఘు వేల్పుల కిరణ్ ( ఏ) సాయి కృష్ణ నిఖిత మంద తిరుమల్ రెడ్డి బండి శంకర్ ఎస్ రాయలింగు మండల భాస్కర్ భూపెల్లి కనకయ్య టి. రాజేష్. జె,సమ్మయ్య రామంచ తిరుపతి, యునైటెడ్ ఆదిలాబాద్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి (సెక్రటరీ) శ్రీనివాస్ (ట్రెజర్స్) పి . వెంకటేష్ (ఛైర్మెన్) పి .మోహన్ భూమయ్య, హరికృష్ణ, పాల్గొన్నారు అని ఛైర్మెన్ (బీఎంర్ ) కరాటే ఫౌండర్ టిఎస్ బండారి సంతోష్ ఆర్గనైజర్ వినయ్, అభిలాష్, చీఫ్ ఆర్గనైజర్ కే .వెంకటేష్ (బీఎంర్ కరాటే సెక్రటరీ) తెలియ జేశారు.

## మాజీ ఎంపీడీఓ ని పరమశించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు11 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మాజీ ఎంపీడీఓ మనోహర్ రావు గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతుండడం తో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అయన నివాసనికి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెల్సుకున్నారు..శాసనసభ్యులతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోజ రెడ్డి , కారముంగి మాజీ సర్పంచ్ గుండెరావు , ముదిరాజ్ శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి విమర్శలు



ప్రస్తుత రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విమర్శలు చేశారు. తాను మొదటి సారి పోటీ చేసినప్పుడు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని, ప్రజలే తనకు డబ్బులు ఇచ్చారన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయంలో నాయకులపై విమర్శలు చేసుకోవచ్చని, కుటుంబ సభ్యులను లాగడం సరికాదని వ్యాఖ్యానించారు. అలా చేసినందుకే గత రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 11 :నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలో గల కేజీ వి బి పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు కే.జీ.వీ.బి. పాఠశాలలో జాతీయ జనరల్ కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ హనుమగౌడ్, రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నోముల సంపత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బట్టి దత్తాద్రి గౌడ్, జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు కర్రే గంగాధర్, జిల్లా జాయింట్ కార్యదర్శి కుంట నవీన్, జిల్లా డైరెక్టర్ కటకం సమంత రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ చైర్మన్ కైరి నరేష్ గౌడ్, దావెల్లిఎల్లయ్య, మెల్ల రాజా గౌడ్, సాయిలు, కే.జీ.వీ.బి. విద్యాలయ ప్రిన్సిపల్, విద్యాలయ ఉపాధ్యాయుల బృందం తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సోషల్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చేస్తే కాలుష్యం నివారించి, స్వచ్ఛమైన గాలిని మనుషులకు అందిస్తుందని, పుష్కలంగా వర్షాలు కురుస్తాయని వారన్నారు. చెట్ల పెంపకం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధతో మొక్కలు పెంపకం చేయాలని వారు కోరారు. అంతేకాకుండా పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినిలు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విని, శ్రద్ధతో చదువుకొని తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, తమ గ్రామానికి, మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు విద్యార్థినిలకు సూచించారు. పాఠశాలలో గల మహిళా ఉపాధ్యాయులు సైతం విద్యార్థినులు ఉన్నత స్థాయిలో రాణించేలా విద్యాబోధన చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్లు, సభ్యులు, కే.జీ. విబి. పాఠశాలలో విద్యుత్ కొరత ఉందని, పాఠశాలకు వెళ్లెందుకు రోడ్డు సౌకర్యం లేదని, ప్రహరీ గోడ సైతం లేదని, దీంతో పలు ఇబ్బందుల్లో విద్య అబ్యాసం కొనసాగించవలసి వస్తుందని విద్యార్థులు విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం కే.జీ.వి.బి. పాఠశాలలో విద్యార్థినిల సౌకర్యార్థం వెంటనే శాశ్వతంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని, విద్యార్థినిల సంరక్షణకై వార్డెన్ ను నియమించాలని, పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే సమస్యలపై నాయకుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి, తీసుకెళ్తామన్నారు.

## జన ప్రసాద్ కు జరిగే సన్మానాన్ని విజయవంతం చేయండి.



తెలంగాణ కెరటం, ఆగస్టు 11, మందమర్రి ఈనెల 13న సి ఈ ఆర్ క్లబ్ లో రాష్ట్ర కనీస విత్తనాల మండలి చైర్మన్గా ఉన్న జనక్ ప్రసాదం ఘనంగా సన్మానిస్తున్నామని ఈ కార్యక్రమానికి కార్మికులకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్యలు, తెలిపారు ఆదివారం ఐఎన్టీయూసీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి కార్మికుల ఆశాజ్యోతి జనక్ ప్రసాద్ 72వ బర్త్డేని పురస్కరించుకొని 13వ తేదీన ఈ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో ఒక మామూలు ఉద్యోగ చేరి అంచలంచలుగా ఎదిగి నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న వేగుచుక్క జన ప్రసాదాన్ని పేర్కొన్నారు స్థాపించి ఆ రోజుల్లో అందరినీ ఏకం చేసి ఎన్నో హక్కులను సాధించిన గొప్ప నాయకుడు జనక్ ప్రసాద్ అని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రజలకు కార్మిక వర్గానికి అంకితం చేశాడని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్గం కాంగ్రెస్ పార్టీ ఆయనకు సమస్త స్థానం కల్పించిందని వారు పేర్కొన్నారు ప్రజలు కార్మికుల విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ సమావేశంలో స్వచ్ఛంద సేవకులు



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 11 సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 2004-2006 బ్యాచ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుల సమావేశానికి హాజరై వారి ఫౌండేషన్ కు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన గుజ్జపు మచ్చేందర్( జిఎంఆర్ ) ఫౌండేషన్ ఛైర్మెన్ గుజ్జపు మచ్చేందర్ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నమ్లిమెట్ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,నారాయణఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మరియు రుద్రరాం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాగల్గిద్ద మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నందు పాటిల్,ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,అభి పవర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వదరాలను ఆశీర్వదించిన బహుజన ముక్తి పార్టీ గట్టి నాయక్ గోవింద నాయక్





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 12 పరిగి నియోజకవర్గంలో పంచాయతీ సెక్రెటరీ వివాహ వేడుకల్లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చర్క డాక్టర్ సత్తయ్య ,ఎల్ హెచ్ పి ఎస్ %ఽ% భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, భారతీయ విద్యార్థి మోర్చా వికారాబాద్ జిల్లా నాయకులు గణేష్ నాయక్, గుండాల రాజు, వినోద్తదితరులు వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం జర్నలిస్టు బోయిన చెన్నయ్య ముదిరాజ్ పాల్గొన్నారు..

# ఎల్వత్ గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన బైక్ పై తిరుగుతూ రోడ్ల పరిశీలన

**– పలు సమస్యలను విన్నవించిన గ్రామస్తులు**



నిర్మల్ జిల్లా తానూర్ మండలం. ఆగస్టు (11) మండలం లోని ఎల్వత్ గ్రామం లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆదివారం పర్యటించారు..గ్రామం లో బుల్లెట్ పై తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్తులతో కలిసి రోడ్లను పరిశీలించారు.ఎల్వత్ నుండి కార్బల గ్రామం వెళ్లే రోడు వర్షాలకు దెబ్బతినడం ఆ వైపు రాక పోకలు నిలిచిపోయే ఆస్కారం ఉంది. తక్షణమే మరమ్మత్తులు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పంచకట్టు తో బుల్లెట్ పై తిరుగుతూ సమస్య లు తెలుసుకోవడం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల గ్రామంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఆయన వెంట బిజెపి మండల నాయకులు శివాజి పటేల్,, మాజీ సర్పంచ్ లు చక్రధర్ పటేల్, సిందే హన్మంత్, అశోక్, సురేష్ తదితరులు ఉన్నారు.

# కొడుకుల కూతుర్ల జాతీయ దినోత్సవం...




కోరుట్ల ఆగస్టు 11 తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ కొడుకుల కూతుర్ల దినోత్సవం వేడుకలు నిర్వహించారు అసోసియేషన్ కార్యాలయంలో పలువురు కొడుకులు కూతుర్లు సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశమై కేక్ కట్ చేసి తల్లిదండ్రులను సన్మానించి వారి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1988 లో ఆగస్టు 11వ తేదీన జాతీయ కొడుకుల కూతుర్ల దినోత్సవం బ్రిటన్ కెనడా దేశాల్లో జరుపుకోవడంతో అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు

# యువ రైతులను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్



మేట్ పల్లి ఆగస్టు 11 మెట్ పల్లి మండలం రామారావుపల్లె గ్రామానికి చెందిన విల్లసాగరపు గంగాధర్ ఇంద్రాల రత్నాకర్ అనే యువ రైతులు తమ యొక్క కేజీ విల్ ట్రాక్టర్ ని రోడ్ పాడవుతుందనే ఉద్దేశ్యంతో మరో ట్రాక్టర్ సహాయంతో ఆ యొక్క కేజీ వీల్ ట్రాక్టర్ ని రోడ్డు దాటించడం చూసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారి వద్ద వెళ్ళి అభినందించారు రోడ్ పాడవుతుందని సామాజిక బాధ్యతతో వాళ్లు ఇలా రోడ్ దాటించడం చూసి ఆనందం వ్యక్తం చేశారు ప్రభుత్వ ధనం వృధా కాకుండా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వీరిని చూస్తే చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ మధ్యలో ఏ రోడ్డు చూసిన కేజీవీళ్లతో పాడైపోతున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేసారు గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో సుమారు 500 కోట్లతో అన్ని రోడ్లను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని రోడ్డు పాడవకుండా వారి యొక్క కేజీ వీల్ ట్రాక్టర్స్ ని ఇలా రోడ్డు దాటియాలని ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మెట్పల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మారు సాయి రెడ్డి బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాల నాయకులు యువ రైతులు తదితరులు పాల్గొన్నారు

# వివేకనందస్వామి విగ్రహాన్ని శుద్ధి.

**– బిజెపి మండల అధ్యక్షుడు రాజుయాదవ్.**



ఖానాపురం ఆగస్టు 11, మండల కేంద్రంలోని హైస్కూల్ లోని ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని శుద్ధి చేసి నివాళు లర్పించినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నుంచి 15 గురువారం వరకు పల్లె నుంచి పట్నం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్వామి వివేకనంద విగ్రహాన్ని శుద్ధిచేసి వివేకానందస్వామి పాదాల వద్ద పుష్పాలు పెట్టి నివాళు లర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, నాయకులు తవుటి రమేష్, లింగబత్తుల యాకసాయన్న, సమ మల్లారెడ్డి, అటిక కుమారస్వామి, కోనిగుంట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహం లోని సమస్యలను పరిష్కరించాలి



వెల్దండ ఆగస్టు 11 మండల కేంద్రము లోని బీసీ వసతి గృహం లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర నాయకులు సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వసతి గృహంలో పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్లో మరమ్మతులు చేయించి హాస్టల్ కు పెయింట్ వేయించాలని,మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని, రూమ్స్ డోర్స్ కిటికీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, హాస్టల్లో ఉన్న మురికి కాలువను తొలగించాలని, వాష్రూమ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్ వార్డెన్, మండల ప్రజా ప్రతినిధులు, కల్వకుర్తి ఎమ్మెల్యే గారు, కలెక్టర్ స్పందించి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల చే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కొమ్ము మధు, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓణిల అలంకరణ వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

పాలేరు ఆగస్టు 11 పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం టి ఎన్ జి ఓ కాలనీ నందు పోలవరపు వీరాంజనేయులు-రజీణి కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని చిన్నారి అస్మిత ను ఆశీర్వదించారు..

# వైరాలో బహిరంగ సభ వేదిక ఏర్పాట్లు పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వైరా ఆగస్టు 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల, రైతుల చిరకాల వాంఛ తీరనుంది. అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు సాగర్ ఆయుకట్టకు చేరనున్నాయి అని ఆయన తెలిపారు .అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూపొందించబడింది అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం అప్పటి 2400 కోట్ల ప్రాజెక్టు ను 18 వేల కోట్లుగా మార్చి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేకపోయింది అని ఆయన ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ పేరుతో గత ప్రభుత్వం విధ్వంసం చేసింది అని ఆయన మండిపడ్డారు. ప్రజల టాక్స్ తో కట్టిన ప్రాజెక్టులలో నిధుల దుర్వినియోగం చేసింది అని ఆయన అన్నారు. ఏన్కూర్ కెనాల్ కు రాజీవ్ కెనాల్ అనే నామకరణం చేయనున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో గీతలు గీసింది అని,రాబోయే రెండేళ్లలో ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో బి ఆర్ యస్ ప్రభుత్వం తలా తోక తెలియకుండా కుక్క గోతులు చేసింది అని, 8 వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టు ను అస్తవ్యస్తంగా చేసింది అని,బేషజాలతో గోదావరి ప్రాజెక్టు ను ఎటువంటి చట్ట అనుమతులు లేకుండా చేసింది అని ఆయన అన్నారు.67 టీఎంసీల లభ్యతకు ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అనుమతులు తీసుకువచ్చింది అని తెలిపారు. గత ప్రభుత్వం ఏడు లక్షల పద్దెనిమిది వేల కోట్లు అప్పులు చేసింది అని అప్పులు ఉన్నా ఇబ్బందులు ఎదురవుతున్నా చిత్తశుద్ధి తో హామీలు అమలు చేస్తున్నాం అని ఆయన తెలిపారు. రైతాంగం కు రూపాయి నుండి లక్ష వరకూ రుణమాఫీ అయింది..ఈ నెల 15న లక్షన్నర నుండి రెండు లక్షల వరకు రుణమాఫీ జరుగుతున్నది అని ఆయన అన్నారు. నలభై రోజుల్లో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి చూపెడతాం అని ఆయన అన్నారు. పేదల భూములు ధరణి పేరుతో దొరలు దోచుకున్నారు అని గత రెవెన్యూ చట్టాన్ని సవరించి ప్రజల మధ్యకు కొత్త రెవిన్యూ చట్టం మీ ముందుకు తెచ్చాము అని ఆయన తెలిపారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మంచి చెబితే మేము స్వాగతిస్తాం అని,ఎల్ ఆర్ యస్ విషయంలో సామాన్యులకు ఇబ్బంది లేకుండా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నామన్నారు. నేటికీ ఎల్ ఆర్ యస్ లో 25 లక్షల అప్లికేషన్ లు పెండింగ్ లో ఉన్నాయి అవి ఆయన అన్నారు, రేషన్ కార్డు తో పాటు ఆరోగ్యశ్రీ కార్డు అందిస్తాము అని వారు తెలిపారు.

# పిడిఎస్యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి..

**– పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్.**

పాలేరు ఆగస్టు 11 పిడిఎస్యు తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు. 16.17,18, తారీకున సిద్దిపేటలో పి డి ఎస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎస్టి బాయ్స్ హాస్టల్ లో కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది.. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో ఉన్న హాస్టల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని వర్షం వస్తే హాస్టల్స్ లో కురుసుకుంటూ నీరు ఆగుతూ మారిపోయిన పరిస్థితి మండల కేంద్రంలో ఉన్న పరిస్థితి కనపడతా ఉంది హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలి గురుకులాల సమస్యలను పరిష్కరించాలి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ తక్షణమే విడుదల చేయాలి శిథిలా వ్యవస్థలో ఉన్న పాఠశాలలు కళాశాలలు హాస్టల్స్ గురుకులాల నూతన భవనాలు నిర్మించాలి. అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి. వారు అన్నారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం పై విద్యార్థులు నిరుద్యోగులు గంపెడంత ఆశలు పెట్టుకున్నారు కానీ కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేకపోవడం దౌర్భాగ్యమైన పరిస్థితి, విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయిస్తామని నేటి అసెంబ్లీ సమావేశాలలో 7.31 శాతానికి కుదించడం చాలా దారుణం, ఒకవైపు నిరుద్యోగ సమస్య మరోవైపు విద్యారంగ సమస్యలు ఇవన్నీ కేంద్రీకృతమై విద్యార్థులను యువకులను అంధకారం లోకి నెట్టు వేసే దుస్థితి దేశంలో మోడీ ప్రభుత్వం మూడవసారి గద్దెనెక్కిన తర్వాత విద్యార్థులను పట్టించుకున్న ఊసే లేదు నాటి ప్రభుత్వ నుండి నేటి ప్రభుత్వం వరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నెలకొల్ప బడ్డాయి ఇటువంటి సందర్భంలో పిడిఎస్యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు తెలంగాణలో నిర్వహించడం ఒక గొప్ప చరిత్రత్మకమైనదని వారు అన్నారు ఇందులో ప్రధానమైన అంశాలు విద్యారంగ పరిస్థితులు మరియు కర్తవ్యాలు ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ (ఎచ్ సి యు) మతం ఫాసిజం పై గొర్రెపాటి మాధవరావు హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు పోటు ప్రసాద్ ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు నూతన ప్రజాస్వామిక విప్లవం పి సూర్యం పిడిఎస్యు నిర్మాణం పని విధానం పి మహేష్ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు అంశాలపై వివరిస్తారు.లి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా నాయకులు గాంధీ మండల కార్యదర్శి వంశి రవితేజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ...

# కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుదర్శన్ నియామకం

11 కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండల పరిధిలోని అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గజవెల్లి సుదర్శన్ కు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, నియామక పత్రాన్ని డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ఆదివారం రోజు అందజేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పిన నర్సారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని,ప్రతి ఒక్కరినీ కలుపుకుని వెళ్తు పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు. కొండపాక, కుకునూర్ పల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,లింగా రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోయెడ వెంకటేశం,బురుగుల సురేందర్ రావు, సిద్ధు, నరేందర్ రావు కనకరావు తదితరులు పాల్గొన్నారు...



# పోలీస్ ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే.

**– ఎమ్మార్పీ ధరను మించి అమ్మితే లైసెన్స్ రద్దు**

**– నాటు సారా ముడి పదార్థాల పై నజరు.**



పరకాల ఆగస్టు 11 పోలీసు మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వైన్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని గుర్తించి వారి కేసులు నమోదు చేయాలని గ్రామాల్లో బెల్ట్ షాపుల నివారణకు చర్యలు చేపట్టాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హనుమకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపుల నివారణ కు పోలీసు మరియు ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వైన్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని వెంటనే గుర్తించి,లైసెన్సు రద్దు చేసి,కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి సంబంధిత అధికారుల ముందే బైండోవర్లు చేయాలన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపు నివారణ,నాటుసారాయి తయారు,రవాణా,సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి బెల్లం,మద్యం తెచ్చేవారిపై కఠినంగా వ్యవరించాలని ఆదేశించారు. గంజాయి,మత్తు పదార్థాలు, అక్రమంగా మద్యం సరఫరా చేసే వారిపై,వ్యాపారం చేసేవారి పై రహస్యంగా సమాచారం సేకరించి,పట్టుకుని కేసులు నమోదు చేయాలన్నారు.

# కోతులతో కోటి కష్టాలు ప్రజా సమస్యలపై ప్రజా సేవకుల పట్టింపు ఏది.?



జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 11 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో కోతులతో ప్రతి దినం కోటి కష్టాలు ఎదుర్కొంటున్నామని ప్రజా సేవకులు పట్టించుకోవడంలేదని మండలంలోని ప్రతీ గ్రామంలో కోతులతో కష్టాలు ఎదుర్కొంటున్నామనే ఆవేదన వ్యక్తమౌతుంది అభయారణ్యంలో ఉండాల్సిన కోతులు జనారణ్యంలోకి ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు గుంపులు గుంపులుగా ఇండ్లల్లోకి ప్రవేశించి గ్రామస్తులను హడలెత్తిస్తున్నాయి. మండల కేంద్రంలో వందల సంఖ్యలో కోతులు సంచరిస్తూ ఇండ్లల్లోకి ప్రవేశిస్తున్నాయని మహిళలు, చిన్నారులను భయపెట్టడమే కాక వారిపై దాడులు చేస్తున్నాయి. గ్రామంల్లో చాలా మంది కోతుల వల్ల గాయపడి చికిత్స పొందిన వారు కూడా ఉన్నారు. కోతులను భయపెట్టడానికి ప్రజలు వివిధ రకాల ప్రయోగాలు చేస్తున్నా ఎలాంటి ఫలితం ఉండడం లేదు. కూరగాయలు, పండ్లతోటలను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదతో ప్రతీ రోజు ఇంటి తలుపులు మూసి ఉంచుతున్నామని మరిచారో ఇక అంతే సంగతులు ఇండ్లల్లోకి కోతులు గుంపులుగా ప్రవేశించి వంట సామగ్రి, దుస్తులు, ఇంట్లోని ఆహార పదార్థాలు చిందర వందర చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడదతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు మహిళలు బయటికి వెళ్లాలంటే జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళడానికి భయపడుతున్నారు. కూరగాయలు, పండ్ల తోటల్లోకి ప్రవేశించి గింజలు, పండ్లు, కాయలను కొరికి నాశనం చేస్తున్నాయని దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో మహాదేవపూర్ మండల కేంద్రంలో వడ్రంగి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్న ఓ వ్యక్తి వారి కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో రాత్రి వేళలో కోతులు ఇంట్లో చొరబడి నానా హంగామా సృష్టించడంతో ఇంట్లో విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంటి ముందున్న పాకతోపాటు పలు సామాగ్రి మంటల్లో కాలిపోయినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు కోతుల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రత్యేక చొరవ తీసుకుని కోతుల బెడదకు చెక్ పెట్టాలనే సంకల్పంతో తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు సొంతగా బోన్లు తయారుచేసి కోతులను పట్టించి కొంతవరకు కోతుల సంఖ్యను తగ్గించారు.ఈ క్రమంలో మూగజీవాలకు ఇబ్బందులు పెడుతున్నారని ఆ సమయంలో గ్రామ సర్పంచ్ కు లీగల్ నోటీసు రావడంతో కోతులను పట్టించే కార్యక్రమాన్ని విరమించుకున్నారు.అప్పటి నుండి కోతుల సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు దీంతో క్రమంగా కోతుల సంఖ్య మరింతగా పెరిగి ప్రస్తుతం ప్రజలకు ప్రధాన సమస్యగా మారింది.ఇదిలా ఉంటే గ్రామంలో కోతుల సమస్యను గుర్తించి ఆ సమయంలో కోతుల సమస్య పరిష్కరించడానికి శ్రీపతి బాపు కృషి చేస్తుంటే శ్రీపతి బాపుకు ప్రజా ఆదరణ లభిస్తుందని గ్రహించిన గ్రామంలోని కొందరు నాయకులు వారి ప్రమేయంతోనే అప్పటి సర్పంచ్ కు మూగజీవులను ఇబ్బందులు పెడుతున్నారని లీగల్ నోటీసులు వచ్చాయని స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి ఇదిలా ఉంటే రోజురోజుకు కోతుల సంఖ్య రెట్టింపై గ్రామంలో నానా హంగామా చేస్తున్నాయి అడవిలో ఉండాల్సిన కోతులు గ్రామాల్లో వచ్చి ఇబ్బంది పెడుతుంటే సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆగ్రాహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న పైసలే అధికారులు జీతాలు తీసుకుంటున్నారు అనే విషయాన్ని అధికారులు గమనించాలని కోతులతో నరకయాతన అనుభవిస్తున్న ప్రజల సమస్య సంబంధిత శాఖ అధికారులకు కనబడడం లేదా ప్రాణ నష్టం జరిగితేనే సంబంధిత శాఖ అధికారులు స్పందిస్తారా అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అడవిలో వానర వనాలు ఏర్పాటు చేసి కోతుల బెడద నివారించాలని ప్రజలు కోరుతున్నారు.





# స్మోకింగ్‌తో లంగ్స్ మాత్రమే కాదు.. ఈ అవయవాలు కూడా దెబ్బ తింటాయి..

ధూమపానం ఆరోగ్యానికి హానికరమని తెలిసిందే. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు స్మోకింగ్ కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్మోకింగ్ అనగానే సహజంగా శ్వాసకోశ సంబంధిత సమస్లు వస్తాయని అనుకుంటాం. అయితే స్మోకింగ్ వల్ల కేవలం ఊపిరితిత్తులపైనే కాకుండా ఇతర అవయవాలపై కూడా ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ స్మోకింగ్ వల్ల శరీరంలో ఏయే భాగాలపై ప్రభావం పడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం.. భారతదేశంలో ప్రస్తుతం 15 ఏళ్లు పైబడిన 20 కోట్ల మంది ప్రజలు ధూమపానానికి బానిసలుగా మారారని చెబుతున్నాయి. ధూమపానం అలవాటు దీర్ఘకాలంగా ఉన్న వారిలో తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. 99 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులకు స్మోకింగ్ కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్మోకింగ్ హృదయనాళ వ్యవస్థను పాడు చేస్తాయని చెబుతున్నారు. శరీరంలోకి ప్రవేశించిన నికోటిన్ రక్తనాళాల సంకోచానికి కారణమవుతుంది. ఈ కారణంగానే శరీరలో రక్త ప్రసరణ ఆగిపోతుంది. ధూమపానం చేసేవారికి రక్తం గడ్డకట్టడం, రక్తపోటు వంటి సమస్యలు రావడానికి ఇదే ప్రధాన కారణం. దీంతో గుండె పోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇక స్మోకింగ్ మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నికోటిన్ కేంద్ర నాడీ వ్యవస్థలో అంతరాయాన్ని కలిగిస్తుంది. నికోటిన మెదడు నరాలను చెడుగా ప్రభావితం చేస్తాయి. దీంతో ఆలోచించే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఇక స్మోకింగ్ వల్ల జీర్ణ వ్యవస్థ సైతం దెబ్బతింటుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్, అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి అనేక సమస్యలకు కూడా స్మోకింగ్ కారణంగా చెబుతున్నారు. అలాగే స్మోకింగ్ వల్ల దంతాలు కూడా పాడయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది చిగుళ్లలో తీవ్రమైన ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. చిగుర్ల నుంచి రక్తం వస్తుంది.

# ఆస్తి సమస్యలతో ఇబ్బందిపడుతున్నారా!

ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు సమస్యలు ఉండడం అన్నది సహజం. వాటిని ఎదుర్కొన్నప్పుడే జీవితం సంతోషమ యంగా ఉంటుందని చెబుతూ ఉంటారు. అయితే చాలా మంది కష్టాలు సమస్యల నుంచి గట్టెక్కించమని దేవుళ్లను ప్రార్థిస్తూ ఉంటారు. మరీ ముఖ్యంగా ఎక్కువ శాతం మంది ఇబ్బంది పడే వాటిలో డబ్బు సమస్య కూడా ఒకటి. సంపాదించిన డబ్బులు చేతిలో మిగలకపోగా అదనంగా అప్పులు చేయాల్సి వస్తోందని చాలామంది తెగ బాధపడుతూ ఉంటారు. మరి అలాంటప్పుడు ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుం దాం.. సంపదకు దేవత అయిన లక్ష్మి, అలాగే హనుమం తుడు వారి ధైర్యానికి ప్రసిద్ధి చెందారు, భక్తికి దేవతలు. వారిని పూజించడం, ఆయా మంత్రాలను జపించడం వల్ల మనలోని బాధలు తొలగిపోతాయట. మరి లక్ష్మీదేవిని అలాగే హనుమంతుడిని పూజిస్తే ఎలాంటి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. లక్ష్మి, హనుమంతల పూజింపడం వల్ల మన సమస్యలు చాలా వరకు తీరుతాయట. ముఖ్యంగా డబ్బు సమస్యలు ఆస్తి సమస్యలు ఉన్నవారు ఎలాంటి పూజలు చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. లక్ష్మి, హనుమంత పూజల వల్ల మీ ఆర్థిక సమస్యలు ఏవైనా ఉన్న కూడా తీరుతాయట. ప్రతి రాత్రి పడుకునే ముందు హనుమాన్ మంత్రాన్ని జపించాలట. ఇంతకీ ఆ మంత్రం ఏంటి అన్న విషయానికి వస్తే.. “మనోజవం మారుతతుల్య వేగం జితేంద్రియం బుద్ధమతం వారిష్టం, వటతమజం వానరాయకామ్యముక్కం శ్రీరామ దత్తం సర్ణ సర్పణం” పురుషులు ఈ మంత్రాన్ని జపించి హనుమంతుడిని పూజిం చవచ్చుట. ఈ మంత్రాన్ని స్నానం చేసిన తర్వాత లేదా రాత్రి పఠించవచ్చని చెబుతున్నారు. ఒకవేళ మీ ఇంట్లో ప్రతికూల కారకాలతో వ్యక్తికి సమస్యలు ఉంటే, రెండు సాధారణ పరిష్కారాలను అనుసరించవచ్చని చెబుతున్నారు. ప్రతికూల సమస్యలతో బాధపడేవారు హనుమాన్ ఆరాధన లక్ష్మీ ఆరాధన చేయవచ్చుట.





# వరలక్ష్మి వ్రతం చేస్తున్నారా..

స్త్రీలు ఎంతో ఇష్టంగా జరుపుకునే ముఖ్యమైన పండుగలలో వరలక్ష్మి వ్రతం కూడా ఒకటి. అమ్మవారిని చాలా చక్కగా అందంగా అలంకరించి ఈ వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకుంటూ ఉంటారు. ఈ వరలక్ష్మీ వ్రతాన్ని శ్రావణమాసంలో జరుపుకుంటారు అన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే కొంతమంది అమ్మవారిని పూజిస్తారు కానీ అమ్మవారికి ఎలాంటి పుష్పాలు అంటే ఇష్టం ఎలాంటి నైవేద్యాలు అంటే ఇష్టం అన్న విషయం తెలియదు. మరి మీరు కూడా వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటుంటే అమ్మవారికి ఎలాంటి పూలను సమర్పించాలి. ఎలాంటి నైవేద్యాలను సమర్పించాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజ చేయడం వల్ల అమ్మవారి అనుగ్రహం తమపై కలిగి ఏ విధమైనటువంటి కష్టాలు లేకుండా తమ కుటుంబాన్ని అభివృద్ధిలో నడిపిస్తూ, తన మాంగల్యాని పదికాలాల పాటు చల్లగా కాపాడుతుందని మహిళలు పెద్ద ఎత్తున వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తారు. మరి అమ్మవారికి ఎలాంటి పుష్పాలు ఇష్టం అన్న విషయాన్ని వస్తే.. అమ్మవారి అలంకరణలో భాగంగా కలువ పువ్వులు, మొగలి పువ్వులు, సంపెంగ పూలు, మల్లె పువ్వులతో పూజ చేయటం వల్ల అమ్మవారికి ఎంతో ప్రీతి చెంది ఆమె అనుగ్రహం కలుగుతుందట. ముఖ్యంగా వరలక్ష్మీ వ్రతం చేసేవారు అమ్మవారికి ఇష్టమైన తొమ్మిది రకాల పిండి వంటలు సమర్పిస్తే ఇంకా మంచి ఫలితాలు కలుగుతాయని చెబుతున్నారు. మరి అమ్మవారికి ఇష్టమైన ఆ తొమ్మిది రకాల పిండి వంటలు ఏంటి అన్న విషయానికి వస్తే.. పూర్ణం బూరెలు, బొబ్బట్లు, పులగం, చలిమిడి, సెనగలు, వడపప్పు, పులిహోర, కేసరి, పంచా మృతాలను నైవేద్యంగా సమర్పించి పూజ చేయటం వల్ల అమ్మవారి అనుగ్రహం మనపై ఉంటుంది. ఈ విధంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన తర్వాత అమ్మవారి కథ చదివి సాయంత్రం ఐదుగురు లేదా తొమ్మిది మంది ముత్తైదువులను ఇంటికి పిలిచి వారికి పసుపు కుంకుమలతో పాటు పండ్లు వాయనంగా ఇవ్వడం వల్ల అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా మనపై ఉంటుందట. అయితే వరలక్ష్మీ వ్రతం చేసే వారు తప్పనిసరిగా ఉపవాసంతో వరలక్ష్మీ వ్రతం చేయటం ఎంతో మంచిదని పండితులు చెబుతున్నారు. కాబట్టి వరలక్ష్మీ వ్రతాన్ని చేసేవారు పైన చెప్పిన విధంగా అమ్మవారిని ఆ పూలతో అమ్మవారిని అలంకరించి నైవేద్యాలు సమర్పించడం వల్ల కోరిన కోరికలు తీర్చి అమ్మవారి అనుగ్రహం తప్పకుండా కలుగుతుందని చెబుతున్నారు.



# కొబ్బరి పువ్వు తింటే బోలెడు బెనిఫిట్స్!

కొబ్బరి పువ్వులో కూడా పుష్కలమైన ప్రయోజనాలను కలిగి ఉంది. ఇందులో డైటరీ ఫైబర్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, కరిగే చక్కెరలు కూడా ఉన్నాయి. కొబ్బరి పువ్వు తినడం వల్ల అలసట, నీరసం వంటి సమస్యలను దూరం చేస్తుంది. కొబ్బరి పువ్వులో ఉండే యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ పరాన్నజీవి వల్ల మన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కొబ్బరి పువ్వు మధుమేహంతో సంబంధం ఉన్న లక్షణాలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నివారిస్తుంది. కొబ్బరి పువ్వు ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా క్యాన్సర్ నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు కొలెస్ట్రాల్‌ను మెరుగుపరుస్తుంది, గుండె జబ్బులను నివారిస్తుంది. కొబ్బరి పువ్వు థైరాయిడ్‌ను నివారించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు జుట్టును బలంగానూ, నల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు చర్మం డతలు, చిన్న మచ్చలు, నల్ల మచ్చలను నివారిస్తుంది, సూర్యరశ్మి నుంచి రక్షణ కల్పిస్తుంది. కొబ్బరి పువ్వు తినడం మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి సహాయపడుతుంది. కొబ్బరి పువ్వు మూత్రపిండాలు, మూత్రాశయ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి హార్మోన్ బ్యాలెన్సింగ్ ప్రయోజనాలు అందిస్తుంది. ఇందులోని కొవ్వు ఆమ్లాలు ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్‌లను తొలగించడంలో సహాయపడతాయి, హార్మోన్ల సమతుల్యత చెక్కుచెదరకుండా ఉంటుంది. కొబ్బరి పువ్వు తినడం వల్ల ఇన్సులిన్ స్రావాన్ని మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

# ఉన్నత ఆలోచనలతోనే అద్భుతమైన విజయాలు సాధిస్తారు

మొదటి పేజీ తరువాయి భాగం




ఎదుటివారి మనసు గెలవడం ముఖ్యం మనం ఎంతమంది ఎదుటివారి మనసు గెలుస్తున్నాం, టీం స్పిరిట్ తో మనం ఎంతమందిని ముందుకు తీసుకుపోగలుగుతున్నాం అన్న ఆలోచన మీకు అద్భుత విజయాలను సాధించి పెడుతుందని హితబోధ చేశారు. మీతో పాటు పనిచేసే, మీ కింద పనిచేసే వారు సరైన మార్గాల్లో నడిపిస్తూ వాళ్ల గెలుపునకు ఇచ్చే సూచనలు మీ గెలుపునకు దోహదం చేయడమే కాదు వారి గెలుపులో మీ గెలుపు తోడ్పడుతుంది అని భావిస్తే గొప్ప విజయాలు సాధిస్తారని తెలిపారు. మోహన్ బాబు యూనివర్సిటీని మొదటిసారి సందర్శించాను. ఇప్పటివరకు వినడమే కానీ చూడలేదు. అద్భుతంగా ఒక మానస సరోవరంలా ఉంది. నైతిక విధానం ఎలా ఉండాలో ప్రతి విద్యార్థికి విద్యాబోధనలో భాగంగా చేయడం అభినందనీయం. ప్రొఫెసర్ కి, టీచర్ కి విద్యార్థికి మధ్య పర్సనల్ బ్యాండేజ్ లేకుండా పోతున్న సమయంలో ఇక్కడ అందించేది కేవలం పర్సనల్ బ్యాండేజ్ అని తెలుసుకొని సంతోషిస్తున్నాను. భారతీయ సంస్కృతిలోని గురుకులాల బాండేజ్ విధానం ఉన్న యూనివర్సిటీ మొదటి స్నాతకోత్వానికి నేను ముఖ్య అతిథిగా రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఎన్ని విజయాలు సాధించిన గతాన్ని మర్చిపోకుండా వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకుంటూ మోహన్ బాబు గారు ముందుకు వెళ్తున్నారు. భారత రాజ్యాంగంలోని సమానత్వం, సౌభ్రాతృత్వం అంశాలను ముందుకు తీసుకుపోయేందుకు మోహన్ బాబు ప్రయత్నిస్తున్నారని అభినందించారు. జీవితంలో అనేక రంగాల్లో నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి అనుకునే వారికి మోహన్ బాబు జీవితం యూనివర్సిటీ లాంటిది అన్నారు. 25 శాతం మంది విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్స్ ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని మోహన్ బాబు గారు మొదటి నుంచి పెట్టుకుని ముందుకు తీసుకు పోవడం అభినందనీయం అన్నారు. సినీ, విద్యా రంగాల్లో ఆయన సామాజిక బాధ్యతను గొప్పగా నిర్వహిస్తున్నారని తెలిపారు. విలన్ గా, కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అన్ని విభాగాల్లో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత నటుడిగా అంత గొప్ప పేరు మోహన్ బాబు సాధించారని గుర్తు చేశారు. సినీ ఇండస్ట్రీలో బిజీగా ఉన్నప్పటికీ దానికి పూర్తిగా భిన్నమైన విద్యా వ్యవస్థను ఎంపిక చేసుకొని పాఠశాల నుంచి యూనివర్సిటీ వరకు అభివృద్ధి చేసి సాధించడం ద్వారా సినీ నటుడు మోహన్ బాబు మనందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పీఈటి గా జీవితాన్ని మొదలుపెట్టి మోహన్ బాబు గారు పద్మశ్రీ స్థాయికి ఎదగడం వెనుక గొప్ప కృషి దాగి ఉందని అన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ ప్రారంభించిన మంత్రులు.

మొదటి పేజీ తరువాయి భాగం



**సీతారామ ట్రయిల్ రన్ విజయ సక్సెస్**
**హెలిప్యాడ్ వద్ద మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ములకలపల్లి మండలంలోని సీతారామ పంపు హౌస్ ట్రయల్ రన్ ప్రారంభించేందుకు వచ్చిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వరావు గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారులను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు గారు హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు.**

తొలుత అశ్వారావుపేట నియోజకవర్గం ముల్కలపల్లి మండలం పూసుకుడెం వద్ద సీతారామ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు, అక్కడ రెండో పంప్ హౌస్ ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. అనంతరం ముల్కలపల్లి మండలం కమలాపురం గ్రామానికి వెళ్లి మూడో పంప్‌హౌస్ ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా వైరాలో వారి పర్యటన చివరి విడతగా ఆగస్టు 15న ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. 2026 ఆగస్టు నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో పునరుద్ఘాటించారు. ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రారంభించడమే కాకుండా.. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇది రైతులకు ఎంతో ఉపశమనాన్ని అందించగలదని మరియు వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వ మద్దతును మరింత బలోపేతం చేయనుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు అసంపూర్తిగా వదిలేసిన సీతారామ ప్రాజెక్టు ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పూర్తయ్యే దశకు చేరుకుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నందున ప్రతి ఎకరాకు నీరు చేరేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ద్వారా పూర్తి ఆమోదం పొందిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గోదావరి నది నుండి 67 టిఎంసిల నీరు అందుతుందని. ఆగస్టు 2026 గడువులోగా ప్రాజెక్టు పరిధిలోని ప్రతి ఎకరాకు నీరు చేరేలా ఈ కేటాయింపు కీలకమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టులో ఏన్కూరు లింక్ కెనాల్ పేరును రాజీవ్ కాలువగా మారుస్తామని ఇది ప్రాంతం అంతటా సాగునీటిని స్థిరీకరించడంలో కీలకంగా ఉంటుందని వివరించారు. పాలేరు ప్రాంతానికి గోదావరి నీటిని తీసుకురావడానికి కీలకమైన యాతలకుంట, జులూరుపాడు టన్నెల్స్ వంటి డిస్ట్రిబ్యూటరీ కాలువలు, కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిర్దిష్ట ప్రదేశాలలో రైల్వే క్రాసింగ్‌లకు సంబంధించిన సవాళ్లను కూడా మంత్రి రెడ్డి ప్రస్తావించారు, నిర్మాణంలో జాప్యాన్ని నివారించడానికి రైల్వే అధికారులతో సహకరించాలని అధికారులను కోరారు.సుప్రీంకోర్టు, కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుంచి అవసరమైన అనుమతులు పొందడంపై అధికారులు దృష్టి సారించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. నిర్మాణ జాప్యాన్ని నివారించడానికి 34.561 మరియు 37.551 కిలోమీటర్ల రైల్వే క్రాసింగ్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. ప్రాజెక్టు లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి 3,000 ఎకరాలతో కూడిన ప్యాకేజీ 1 మరియు 2 కోసం తక్షణ భూసేకరణ అవసరమని ఆయన వివరించారు. ఈ పనులు పూర్తయితే 3.40 లక్షల ఎకరాలకు సాగునీరు స్థిరీకరించడంతోపాటు అదనంగా 2.60 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని పేర్కొన్నారు.

ప్రాజెక్ట్ ప్యాకేజీలు 1 మరియు 2 కోసం అవసరమైన మిగిలిన 1,658 ఎకరాల భూమిని తక్షణమే సేకరించడంపై కీలక దృష్టి సారించామని ఈ ప్యాకేజీలను సకాలంలో పూర్తి చేయడం ద్వారా 3.40 లక్షల ఎకరాలకు సాగునీరు స్థిరీకరించి, సాగునీరు తీసుకురావడానికి ప్రజల సహకరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. "సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీటికి అందిస్తుంది, ఇది వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి మరియు రైతుల జీవనోపాధిని మెరుగుపరుస్తుందని. ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రీడిజైనింగ్ పేరుతో గత పాలక వర్గం అసమర్థత, వృథా ఖర్చుతో ప్రాజెక్టు వ్యయాన్ని రూ.2,400 కోట్ల నుంచి రూ.18,000 కోట్లకు పెంచారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. దీనికి విరుద్ధంగా, ఖర్చులను అదుపులో ఉంచుకుంటూ అవసరమైన అన్ని అనుమతులు మరియు నీటి కేటాయింపులను సాధించడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు వల్ల విశాలమైన ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందని, రైతుల చిరకాల అవసరాలు తీరుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నమ్మదగిన నీటి వనరును అందించడం, ఉత్పాదకతను పెంపొందించడం మరియు ప్రాంతమంతటా రైతుల జీవనోపాధిని మెరుగుపరుస్తుందని మంత్రులు విశ్వాసం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన కీలకమైన అనుమతులు, కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం దక్కించుకున్న ఘనత ఉత్తమ్‌కుమార్‌రెడ్డిదే. 2026 ఆగస్టు నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని, తెలంగాణ వ్యవసాయ శ్రేయస్సులో కొత్త శకానికి నాంది పలుకుతామని హామీ ఇచ్చారు.

ఈ ట్రయల్ రన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పటేల్, పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ సహా ప్రముఖ అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతిని కాపాడుకుందాం.

## – ఆర్ శ్రీరాం నాయక్ పిలుపు



హైదరాబాద్, ఆగస్టు 11(వుదయం ప్రతినిధి): మనువాద సంస్కృతి ప్రభావం వలన ప్రాచీన గిరిజన సంస్కృతి, ఆచారాలు రోజురోజుకు కనుమరుగవుతున్న తరుణంలో తీజ్ లాంటి ఉత్సవాలు గిరిజన సంస్కృతిని కాపాడుకునే విధంగా చేస్తాయని అటువంటి సంస్కృతిని కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరామ్ నాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో ఆదివారం సా%శీ%క్రియ తండా మరియు ధోబి గాట్ ప్రాంతాల్లో బంజారాల తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గిరిజనుల సాంప్రదాయ ఆటలు పాటలతో ఆ ప్రాంతం కోలాహాలంగా మారింది. పెళ్ళికాని గిరిజన అమ్మాయిలు గోధుమ నారతో 9 రోజులపాటు పెంచిన తీజ్ బుట్టలను నెత్తి మీద పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి బంధం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తెగలు తరతరాలుగా ఇతర మతాచారాలకు భిన్నంగా తమ సంస్కృతిని కాపాడుకుంటూ ఉనికిని చాటుకుంటూ వస్తున్నాయన్నారు. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల ఫలితంగా గిరిజనుల సంస్కృతి, ఆచారాలు ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తోడు ఆధిపత్య మనువాద సంస్కృతి గిరిజన సంస్కృతిని నాశనం చేసే విధంగా చాప కింద నీరు లాగా ప్రవేశిస్తున్నదని అన్నారు. ఎంతో పురాతనమైన గిరిజన తెగల సంస్కృతిని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ సనాతన ధర్మంతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెగల సంస్కృతి వేరు మత సంస్కృతి వేరు అన్న విషయాన్ని బండి సంజయ్ తెలుసుకోవాలని హితవు పలికారు. గిరిజన తెగల సంస్కృతిని పరిరక్షించడం కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ వెంకన్న, భూక్యా హరినాయక్, ఉపాధ్యక్షులు బానోత్ సీతారాం నాయక్, మాలోత్ కిషన్, జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ పార్వతి, యస్.అశ్విని, గుగులోత్ రెడ్డి, సాయికుమార్, జరుపుల లతిరామ్, బానోత్ శ్రీరామ్, లకావత్ కృష్ణ, రమేష్ పూర్ణ, సుధాకర్ ,బానోతు జేత్రాం, వెంకన్న,నీల,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లా నర్సయ్య కోసం విదేశాంగ మంత్రికి కెటిఅర్ లేఖ

- పాస్ పోర్ట్ పొగొట్టుకొని బహ్రెయిన్ జైల్లో చిక్కుకుపోయిన సిరిసిల్ల వాసి నర్సయ్య
- నర్సయ్య ను భారత్ కు రప్పించేందుకు కృషి చేస్తానన్న కేటీఆర్
- విదేశాంగ శాఖతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి కూడా ఈ మేరకు కేటీఆర్ విజ్ఞప్తి
- బహ్రెయిన్ లోని పార్టీ ఎన్ఆర్ఐ విభాగం, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం
- సమన్వయం చేసుకొని నర్సయ్య విడుదలకు సహకరించాలని సూచన

బహ్రెయిన్ జైల్లో చిక్కుకుపోయిన సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన 62 ఏండ్ల మానువాడ నర్సయ్యకు అండగా ఉంటానని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నర్సయ్యను వేంటనే దేశానికి రప్పించేలా చూడాలని కోరుతూ విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జయశంకర్ కు కెటిఅర్ ఈ మేరకు ఒక లేఖ రాశారు. అనేక సంవత్సరాలుగా ఆచూకీ లేకుంటే పోయిన నర్సయ్య బహ్రెయిన్ లోని జైల్లో పాస్పోర్ట్ సమస్యలతో చిక్కుకున్నారు. బతుకు దెరువు కోసం 28 ఏళ్ల క్రితం బహ్రెయిన్ వెళ్లిన నర్సయ్య బహ్రెయిన్ లో చిక్కుకు పోయారు. గత జనవరి నుంచి అక్కడి జైల్లో ఉన్నాడు. 1996 లో బహ్రెయిన్ వెళ్లిన నర్సయ్య అక్కడి ది అరబ్ ఇంజనీరింగ్ అండ్ కాంట్రాక్టింగ్ కంపెనీలో మూడేళ్ళ పాటు తాపీ మేస్త్రీ గా పనిచేశాడు. 1999 ఆగస్ట్ లో ఆయన వర్క్ పర్మిట్ ముగిసినా ఆయన అక్కడే పనిచేస్తూ ఉన్నాడు నర్సయ్య. ఆయన పాస్ పోర్ట్ గడువు 2001 లో ముగియటంతో బహ్రెయిన్ లోని ఇండియన్ ఎంబసీ రెన్యువల్ చేసింది. ఇప్పుడు ఆ పాస్ పోర్ట్ గడువు కూడా ముగిసింది. నర్సయ్య పాస్ పోర్ట్ పొగొట్టుకున్నాడు. వర్క్ పర్మిట్, పాస్ పోర్ట్ లేకపోవటంతో అక్రమంగా తమ దేశంలో ఉంటున్నాడని నర్సయ్యను బహ్రెయిన్ పోలీసులు అరెస్ట్ చేసి జైల్లో ఉంచారు. దీంతో నర్సయ్య జైల్లో ఉన్న విషయం వెలుగులోకి వచ్చింది . నర్సయ్యను భారత్ కు రప్పించాలని అతని భార్య లక్ష్మి, కూతుళ్లు సోన, అపర్ణ, కుమారుడు బాబు కోరుతున్నారు. ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టికి రావటంతో ఆయన స్పందించారు. నర్సయ్య ను భారత్ కు రప్పించేందుకు అన్ని విధాలుగా తన సహకారం ఉంటుందని చెప్పారు. నర్సయ్యకు తాత్కాలిక పాస్ పోర్ట్ ను ఇచ్చే విషయంలో విదేశాంగ శాఖ చొరవ చూపాలని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జయశంకర్ కి విజ్ఞప్తి చేస్తూ ఒక లేఖను కెటిఅర్ రాశారు. కేంద్ర విదేశాంగ శాఖ తోపాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ విషయంలో పూర్తి సహకారం అందించి నర్సయ్య పాస్పోర్ట్ జారీ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి కూడా ఈ మేరకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. నర్సయ్యను విడుదల చేసి భారత్ కు పంపించాలంటే ఆయన భారతీయుడని తెలిపే ఆధారాలను బహ్రెయిన్ ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉందని, నర్సయ్య గుర్తింపును ధృవీకరించాలని బహ్రెయిన్ ప్రభుత్వ సంస్థ 'లేబర్ మార్కెట్ రెగ్యులేటరీ అథారిటీ' 2024 జనవరి 8న బహ్రయిన్ లోని భారత రాయబారికి లేఖ రాసిందని తెలిపిన కేటీఆర్, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నర్సయ్యను వెంటనే స్వదేశానికి పంపించే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు నర్సయ్య కు భారత ప్రభుత్వం తాత్కాలిక పాస్ పోర్ట్ ను జారీ చేస్తే బహ్రెయిన్ ప్రభుత్వం అతన్ని డిపోర్ట్ చేసి తిరిగి భారత్ కు పంపించే అవకాశం ఉందన్నారు. అదే విధంగా బహ్రెయిన్ లోని పార్టీ ఎన్ఆర్ఐ విభాగం, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం సమన్వయం చేసుకొని నర్సయ్య విడుదలకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్ పాస్‌పోర్ట్ అధికారి పాత రికార్డులను పరిశీలించి నర్సయ్య చిరునామా కనుక్కొని సంబంధిత జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల ద్వారా నివేదిక నివేదిక ఇవ్వాల్సి ఉందని, ఈ విషయంలో హైదరాబాద్ పాస్ పోర్ట్ అధికారి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ తో తో మాట్లాడి వీలైనంత నివేదిక ఇచ్చేలా ప్రయత్నం చేస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం తో పాటు రాష్ట్ర ఎన్నారై వ్యవహారాల శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియను మరింత వేగంగా తీసుకెళ్లాలని తన కార్యాలయ సిబ్బందికి కేటీఆర్ ఆదేశించారు.

# పత్రికా స్వేచ్ఛ, విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

## ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, పత్రికా స్వేచ్ఛ, విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కాచిగూడ, హైదరాబాద్ లోని ఎస్టీయూ భవన్ లో ఏర్పాటు చేసిన స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్టీయూ సంఘం తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

సమావేశంలో ఎస్టీయూ టియస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం. పర్వత్ రెడ్డి, జి. సదానందం గౌడ్ లు మాట్లాడుతూ... పే రివిజన్ కమిటీ తన నివేదికను పూర్తి చేసి ప్రభుత్వానికి వెంటనే అందించాలని కోరారు. ఎన్నో అవాంతరాలు ఎదురైనప్పటికి, ప్రభుత్వాన్ని ఒప్పించి, ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పూర్తి చేయడంలో తమ సంఘం కీలక పాత్ర పోషించిందని అన్నారు. త్వరలోనే సర్వీసు రూల్స్ సాధించి, ఎంఈఓ, డిప్యూటీ ఈవో, డైట్ మరియు జూనియర్ లెక్చరర్ పదోన్నతులు ఇప్పించుటకు రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు.

ఉపాధ్యాయులకు శాపంగా మారిన 317 జీవో పైన నియమించిన కేబినెట్ సబ్ కమిటీ ద్వారా ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం నాటికి డి. ఎస్. సి ద్వారా కొత్తగా ఉపాధ్యాయులను నియమించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయడానికి కృషి చేస్తామన్నారు. 5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, బి. ఎడ్, డి. ఎడ్ లతో నిమిత్తం లేకుండా ఎస్జీటీ ఉపాధ్యాయులందరికి పదోన్నతులు ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. కెజిబివిలలో పనిచేస్తున్న మహిళా సీఆర్టీ ఉపాధ్యాయులకు అన్ని రకాల సెలవులతో పాటు, మినిమం టైం స్కేల్ మంజూరికై ఇది వరకే ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామన్నారు. కొత్త ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండిరగులో ఉన్న నాలుగు డిఎ లు, పీఆర్సీ అమలు, సిపియస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల అన్ని రకాల పెండిరగ్ బిల్లులు క్లియర్ చేయించడానికి ఉప ముఖ్యమంత్రితో చర్చించినట్లు వివరించారు. ఎయిడెడ్, మోడల్ స్కూల్ టీచర్ల కు ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని, వారికి బదిలీలు, పదోన్నతులు కల్పించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లుగా ఉన్నతీకరించాలని, వివిధ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, నాయకులు జుట్టు గజేందర్, ఎ. వి సుధాకర్, ఎల్. యం. ప్రసాద్, పోల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, శంకర్ మతంగి, అజర్ జహా, శీతల్ చౌహాన్ లతో పాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత గంజాయి,డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు.

హైదరాబాద్, విద్యార్థులు,యువత గంజాయికి,డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సెంట్రల్ జోన్ డిసిపి అక్షాంష్ యాదవ్ ఐపిఎస్,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ గార్లు యువతకి పిలుపునిచ్చారు.

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హైద్రాబాద్ సెంట్రల్ సిటి కమిటి అధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందాం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది . ఈసందర్భంగా డిసిపి అక్షాంష్ యాదవ్ మాట్లాడుతూఅనేకమంది విద్యార్థులు,యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు.ఎక్కడ గంజాయి, డ్రగ్స్ కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని యువత విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉపాధి కోసం ప్రయత్నాలు చేయాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచనలు ఇచ్చారు. డివైఎఫ్ఐ యువజన సంఘం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలి. అదేవిధంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందని, డివైఎఫ్ఐ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు ,యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు ,యువత గంజాయి డ్రగ్స్ కు బానిసలు కాకుండా మంచి ఉన్నతమైన చదువులు చదివి సమాజ అభివృద్ధికి పునాదులు వెయ్యాలని అన్నారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హైద్రాబాద్ సెంట్రల్ సిటి జిల్లా అధ్యక్షుడు దామెర హష్మీబాబు,జిల్లా కార్యదర్శి ఎండి.జావెద్,డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కొమ్ము విజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు జాజల రవి లు పాల్గొన్నారు.

# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం చేపట్టాలి

## బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చెయ్యాలి

హైదరాబాద్, ఆగస్టు 11(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో విద్యా వాలంటీర్ల నియామకాలు జరిపి రిలీవ్ కానీ ఉపాధ్యాయులను బదిలీ అయిన స్థానాలకు పంపాలని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు

ఈ సందర్భంగా మాట్లాడుతూనారాయణపేట, వికారాబాద్ జిల్లాలకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పేరిట నియమిస్తూ, నెల గౌరవ వేతనం రూ.15,600గా నిర్ణయించడం హర్షణీయం అని ఇలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకాలు వెంటనే పూర్తి చేసి రిలీవ్ కానీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయ పోస్ట్ తో పాటు బోధనేతర పనుల కొరకు ప్రతి పాఠశాలలో ఒక నాన్ టీచింగ్ పోస్ట్ ను మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేసారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net